ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 12 ఆగస్టు 2025 పేజీలు : 10



# సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో ఎంపికవ్వాలి

- అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాము
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

2

## నులిపురుగుల నిర్మూలన దిశగా

# సమిష్టి కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 11(ప్రజా జ్యోతి)**

నులి పురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, ఉప వైద్యాధికారి డా. అనిత లతో కలిసి హాజరై విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలను తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగులను నిర్మూలించి...మిగతా 2లో

## ప్రజా సమస్యలకు శాశ్వత

# పరిష్కారం చూపాలి

ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలి
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
పోలీసు ముఖ్య కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ
పోలీస్ ప్రజావాణి లో 43 ఫిర్యాదులు నేరుగా స్వీకరించిన జిల్లా ఎస్పీ
వాటిని పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత అధికారు లకు ఆదేశాలు జారి

2



## కేంద్ర తపాల, కమ్యునికేషన్ శాఖ సహాయ మంత్రిని కలిసి న ఆదిలాబాద్ ఎంపీ

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 11, (ప్రజా జ్యోతి)**

ఢిల్లీలో ఆదిలాబాద్ పార్ల మెం ట్ సభ్యులు గోడం నగేష్ సోమ వారం కేంద్ర తపాలా, కమ్యూ నికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసానీ చంద్రశేఖర్ ని మ ర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో ని తపాల కార్యాలయాలు మెరుగుపర్చేంకు మౌలిక వసతు లు, సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ మేరకు మంత్రి సా నుకూలంగా స్పందించారు. ఎం పీ తో రాష్ట్ర పార్టీ కౌన్సిల్ మెం బర్ మాజీ జడ్పీటీసీ తాటి పెల్లి గంగాధర్ రావు( రాజు), సీనియర్ నాయకులు మాజీ రైల్వే బోర్డ్ డైరెక్టర్ ఉ న్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



వార్త 11లో

ప్రజావాణి కార్యక్రమంలో అం దిన దరఖాస్తులను త్వరితగ తిన పరిష్కరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్త అన్నారు. సోమవారం ఐటీడీఏ ప్రాంగణంలోని ప్రాజెక్టు అధికా రి సమావేశ మందిరంలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ అధికారులతో కలిసి అర్జిదారు ల నుండి దరఖాస్తులు బేల మండలం నుండి హరిత బి.ఎ డ్, టెట్ పాస్ అయి ఉన్నానని సిఆర్టి ఉద్యోగం కావాలని అర్జీ చేసుకున్నారు,

# సివిల్స్ లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలి

### అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది

### మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాము

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**మంచిర్యాల, 11, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సివిల్స్ లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలని, అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు . ప్రజా భవన్ లో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు , రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు పాల్గొన్నారు . సోమవారం డిప్యూటీ సీఎం ప్రజాభవన్ లో సింగరేణి ఆధ్వర్యంలో మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే



కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . మానవ వనరులు అతి ముఖ్యమైనవని, అవి బలమైన పెట్టుబడులని, ఆ మానవ వనరులను సానబట్టి వజ్రాలుగా తయారు చేస్తే సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతారని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేసి సివిల్స్ కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో కొంత సాయం చేస్తే వారు లక్ష్యం సాధించేందుకు ఉపయోగపడు తుందని ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. అభ్యర్థులకు మనోధైర్యం కల్పించేందు కు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో సంవత్సరం ఈ కార్యక్రమం చేపట్టిందని, మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నామని, ఇంటర్వ్యూ కి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తా మని భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా పదిమంది సివిల్ సర్వీసెస్ కి ఎంపికయ్యారన్నారు .ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకం, ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి సివిల్ సర్వీసెస్ ద్వారా అవకాశముంటుంది. వేలాది మంది రాష్ట్రంలో పనిచేసినా ఎస్.ఆర్ శంకరన్, పార్థసారథి, మాధవరావు వంటి కొద్ది మంది పేర్లు మాత్రమే జనం గుండెల్లో నిలిచిపోయారని, నిబద్ధతతో సేవలందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరవేస్తేనే ప్రభుత్వాలు ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయని అన్నారు. అధికారుల్లో చిత్తశుద్ధి లోపిస్తే ప్రభుత్వ లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా ఫలితం ఉండదని, ఎస్.ఆర్ శంకరన్ సాంఘిక సంక్షేమ శాఖలో సెక్రటరీగా ఉన్నప్పు డు చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి ఉపయోగపడ్డాయ న్నారు. 45 వేలకు పైబడి ఉన్న సింగరేణి కార్మికులు సింగరేణి సంస్థను బతికిస్తూ పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారని, మీ ప్రయత్నంలో, విజయం సాధించే క్రమంలో సింగరేణి కార్మికుల ఆశీస్సులు మీకు ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని, వీటిలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ వంటివి ఉన్నాయని, రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్స్ కు ఎంపికైతే రాష్ట్రానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకం గొప్ప ఆశయంతో జరుపుతున్నామని, ఈ పథకం సహాయంతో సివిల్స్ లో విజయం సాధించి, పరిపాలన విభాగంలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ కూడా మాట్లడారు . సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ, పేద ఇంటి పిల్లలు కూడా సివిల్స్ లో విజయం సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ల మార్గనిర్దేశంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని , సివిల్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థు లు ఆర్థిక ఇబ్బందుల గురించి ఆలోచించకుండా లక్ష్య సాధన పైనే పూర్తి దృష్టి సారించడం కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందని , ఈ ఏడాది ఎక్కువ మంది ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధించి, లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందుకోవటం ఆనందంగా ఉందన్నారు.

30 మంది సివిల్స్ విజేతలకు మెమెంటోల బహూకరణ.......

కాగా 2024లో తెలంగాణ ప్రాంతం నుండి సివిల్స్ విజేతలైన 30 మందికి ఈ సందర్భంగా మెమెంటోలను బహూకరించారు. వీరిలో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద లబ్ధి పొందిన అభ్యర్థుల్లో వరంగల్ కు చెందిన ఎట్టబోయిన సాయి శివాని సివిల్స్ లో 11వ ర్యాంక్ సాధించడంపై ముఖ్య అతిథులు తమ అభినందనలు కురిపించారు. అలాగే ఫారెస్ట్ సర్వీసెస్ కి ఎంపికైన నలుగురికి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన ఇద్దరికి కూడా ఈ సందర్భంగా జ్ఞాపికలను అందజేశారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన మాక్ ఇంటర్వ్యూల ద్వారాలబ్ధి పొందిన కర్ణాటక నుంచి ఒక్కరు, మహారాష్ట్ర నుంచి ఒకరికి జ్ఞాపికలను అందజేశారు.సమాజ సేవా కార్యక్రమాలలో సింగరేణి భేష్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గండ్ర సత్యనారా యణ, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్ లు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇంకా సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారాయణ, కే వెంకటేశ్వర్లు, గౌతమ్ పొ ట్రు, జీఎం (కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, అధికార సంఘం నాయకులు లక్ష్మీపతి గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# నులిపురుగుల నిర్మూలన దిశగా సమిష్టి కృషి చేయాలి



(మొదటి పేజీ తరువాయి)

పిల్లల ఆరోగ్యం కొరకు అందరూ కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 58 వేల 480 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ మాత్రలను తినిపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 930 అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలలో పిల్లలందరికీ మాత్రలు అందించడం జరుగుతుందని, వైద్య ఆరోగ్య, విద్య, సంక్షేమ శాఖలు, మున్సిపల్, గ్రామపంచాయతీ ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. నులి పురుగుల నిర్మూలనతో రక్తహీనత తగ్గి పిల్లలను పోషణ మెరుగుపడుతుందని, మానసిక, శారీరక అభివృద్ధి జరిగి అభ్యాసన సామర్థ్యం, పాఠశాలలో హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. పిల్లలందరికీ మాత్రలు తినిపించాలని, 1-3 వయసుగల పిల్లలకు సగం మాత్ర చూర్ణం చేసి నీటితో ఇవ్వాలని, 3 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఒక మాత్రను చప్పరించి తీసుకోమని చెప్పాలని, పరిశుభ్రమైన నీటిని త్రాగించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులను శుభ్రపరుచుకోవాలని తెలిపారు. పాదరక్షలు లేకుండా ఆటలు ఆడడం, బహిరంగ మలవిసర్జన, మురికి చేతులు కారణంగా నులిపురుగుల అభివృద్ధి జరిగి రక్తహీనత, ఆకలి లేకపోవడం ఇతర వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది పిల్లలందరికీ మాత్రలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. ఎ. ప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బొరిగామ పాఠశాలను సంద ర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

### ఆరోగ్య పాఠశాల పరిశీలన

**ఇచ్చోడ, ఆగష్టు 11, (ప్రజా జ్యోతి)**

ఇచ్చొడ మండలంలోని బొరిగా మ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సంద ర్శించారు. ఈ సందర్భంగా పా ఠశాలలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమాలు పరిశీలించారు. ఇందులో భాగంగా నాటిన సేంద్రియ ఎరువులతో పండి స్తున్న మొక్కలను పరిశీలించా రు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే అ నిల్ జాధవ్ కి శాలువాతో స న్మానించారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.



# సిర్పూర్(టీ) లో న్యాయవాదుల విధుల బహిష్కరణ

**సిర్పూర్ టౌన్: ఆగస్టు 11, ప్రజా జ్యోతి న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా,ఆసిఫాబాద్ కు చెందిన న్యాయవాది నరహరి పై కొంతమంది దాడి చేయడానికి నిరసిస్తూ సిర్పూర్(టి) బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.శ్రీనివాస్ మాట్లాడుతూ! ఆసిఫాబాద్ న్యాయవాది నరహరి పై దాడి చేసిన నేరస్తులను ప్రోత్సహిస్తూ అక్రమంగా నరహరి పై ఎస్సీ/ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టినటువంటి మరియు సమాజాన్ని విడదీయు టకు సహకరిస్తున్న రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ కు సస్పెండ్ చేయాలని సిర్పూర్(టి) బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు



బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు జనరల్ సెక్రెటరీ గంట కళ్యాణ్, రైస్ అహ్మద్,ఎం.శంకర్రావు,వి. కిషోర్ కుమార్,టి. దయ రాజ్ సింగ్, సిహెచ్ శ్రీనివాస్,జి.గణపతి,డి వామన్ రావు,పి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

**ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చే పట్టాలి**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**పోలీసు ముఖ్య కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ**

**పోలీస్ ప్రజావాణి లో 43 ఫి ర్యాదులు**

**నేరుగా స్వీకరించిన జిల్లా ఎస్పీ**

**వాటిని పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత అధికారు లకు ఆదేశాలు జారి**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 11, (ప్రజా జ్యోతి)**

ప్రజా సమస్యల పట్ల బాధ్య తాయుతంగా వ్యవహరిస్తూ వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదును స్వీకరిస్తూ ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే దిశగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యా లయం లో గ్రీవెన్స్ డే కార్యక్ర మాన్ని నిర్వహించిన జిల్లా ఎ స్పీ కి, జిల్లా నలుమూలల నుం డి ఫిర్యాదుదారులు పెద్ద ఎత్తు న తరలివచ్చి నేరుగా పోలీసు ముఖ్య అధికారికి తమ సమ స్యలను



విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సం బంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి ప్రజా సమస్యలకు సిబ్బందిని కేటా యించి త్వరితగతిన సమస్య లుపరిష్కరించే దిశగా కృషి చే యాలని సూచించారు. ప్రజా సమస్యలను విన్నవించిన ఫి ర్యాదులలో భూ సమస్యలు, ఫోర్జరీ సమస్యలు, కుటుంబ కలహాల సమస్యలు, భార్యా భర్తల మధ్య గొడవ, తండ్రి కొ డుకుల సమస్యలు, కేసుల పు రోగతి, కేసుల దర్యాప్తు తదు పరివాటిపై సమస్యలను జిల్లా పోలీసు ముఖ్య అధికారికి నే రుగా ఫిర్యాదులను అందించి సమస్యలను విన్న వించుకు న్నారు. సోమవారం దాదాపు 43 మంది ఫిర్యాదుదారులు జిల్లా నలుమూలల నుండి త మ సమస్యలను తెలియ జేశా రు. సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీకి నేరుగా సమాచా రం అందించాలనుకునే వారు నేరుగా వాట్సఅప్ ద్వారా త మ సందేశాన్ని 8712659973 నెంబర్ కు తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని తెలిపారు. ప్రజా ఫి ర్యాదుల కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ల ఏర్పాట్ల పై సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం**

**పలు సూచనలు సలహాలు చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 11, (ప్రజా జ్యోతి)**

స్వాతంత్ర దినోత్సవ వేడుకల కు పకడ్బందీ ఏర్పాట్లు చేయా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం కలె క్టరేట్ కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఛాంబర్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ల ఏర్పాట్లపై జిల్లా అధికారుల తో కలెక్టర్ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన ఏర్పాట్లను పక డ్బందీగా చేయాలనీ అన్నారు స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లను జిల్లా కేంద్రం లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించను న్నామని అందుకనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సం బంధిత అధికారులకు సూచిం చారు. వేడుకలకు వచ్చే అతిథి కి పొలిసు గౌరవ వందనంతో పాటు పొలిసు బందోబస్త్ ఏ ర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలి పారు. వేడుకల సందర్భంగా విద్యుత్ అంతరాయం కలగ కుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. పాఠ శాలల



విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించే సాంస్కృతిక కార్య క్రమాలను ఏర్పాటు చేయాల ని, అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలపై సంబంధిత శాఖల అధికారులు స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించా రు. ఆరోగ్య, అగ్నిమాపక సి బ్బంది అందుబాటులో ఉండా లని ఆయన తెలిపారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్ట ర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని జిల్లా అధికారులు, త దితరులు పాల్గొన్నారు.



# పక్షవాతం బాధితురాలికి షైన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 10 వేల రూపాయల ఆర్థిక సాయం




**సిర్పూర్ టౌన్: ఆగస్టు 11, ప్రజా జ్యోతి న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని డౌనల్ ఏరియా కు చెందిన స్వర్గీయ కలాం సతీమణి ఎడమ చేయి, ఎడమ కాలికి పక్షవాతం (స్ట్రోక్) రావడంతో ఆమెకు చికిత్స నిమిత్తం షైన్ వెల్ఫేర్ సొసైటీ సిర్పూర్ (టి) ఆధ్వర్యంలో పదివేల రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడు తూ!మా సంస్థ కులమత భేదం లేకుండా మానవత్వం కోసం పనిచేస్తుందని. ఎవరికైనా కష్టం వచ్చినపుడు,వారు అర్హులై ఉంటే తప్పకుండా సహాయం అందిస్తామని" తెలిపారు. ఈ కార్యక్రమం లో షైన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగ పిల్లలకు ఉచిత ఫిజియోథెరపీ సేవలు ప్రారంభం



**కాగజ్ నగర్ రూరల్: ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)**

కొమురం భీం జిల్లా చింతలమానేపల్లి మండలంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా విభాగం (ఐ.ఈ.ఆర్.సి), ఎంపీపీఎస్ దుబ్బగూడ నందు దివ్యాంగ విద్యార్థుల కోసం ఉచిత ఫిజియోథెరపీ సేవలను సోమవారం నుండి ప్రారంభించినట్లు మండల విద్యాధికారి పాసాల జయరాజు గారు తెలిపారు. ప్రతి నెల నాలుగుసార్లు నిర్వహించనున్న ఈ ఉచిత ఫిజియోథెరపీ సేవలను మండలంలోని 18 సంవత్సరాల లోపు దివ్యాంగ పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఫిజియోథెరపిస్ట్ సునీల్ గారు హాజరై విద్యార్థులకు ప్రత్యక్ష ఫిజియోథెరపీ సేవలు అందించారు. ఈ కార్యక్రమం ఐ.ఈ.ఆర్.పి సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగింది. సిఆర్పీ లు రవీంద్రనాథ్, శివరాం, ప్రధానోపాధ్యాయులు కవిత, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆలయాలలో శ్రావణమాస శోభ..

**వాంకిడి,ఆగస్టు 11(ప్రజాజ్యోతి )**

వాంకిడి మండల కేంద్రంలోని శివ కేశవ ఆలయం తో పాటు హనుమాన్ ఆలయాలలో శ్రావణ సోమవారం సందర్భంగా ఉదయం నుండే భక్తులు ఆలయాలకు క్యూ కట్టారు, శ్రావణమాస సోమవారం శివుడికి ప్రీతికరమైన రోజు కాబట్టి, భక్తులు అభిషేకాలు, పెట్టకపోజలు చేపట్టారు, ఆలయాలలో పండుగ వాతావరణం నెలకొంది..



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### ...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 11( ప్రజా జ్యోతి):**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం సంగమల్లయ్యపల్లె గ్రామానికి చెందిన ఎం. వెంకటేశం తన ఇల్లు కూలిపోయినందున రికార్డుల నుండి ఇంటి నెంబర్ తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన దుర్గం మోహన్ తాను నెన్నెల మండలం నెన్నెల శివారులో కొనుగోలు చేసిన భూమికి తన పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామానికి చెందిన చింతం నారాయణ తనకు బట్వాన్ పల్లి శివారులో గల భూమికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరుపకూడదని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం సుంకరిపల్లి కాలనీకి చెందిన దుర్గం భాగ్య దినసరి కూలీ అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మాల మహానాడు ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రభుత్వం తీసుకువచ్చిన షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ శాఖ ప్రతినిధులు తమ దరఖాస్తులో శ్రీరాంపూర్ ప్రాంతంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణంలోని 10, 28 వార్డులో గల మారుతీ నగర్ రోడ్ నం.2 కాలనీవాసులు తమ ప్రాంతంలో గల హనుమాన్ మందిర్ వెనుక నాలా వంకరగా ఉండడంతో మురుగునీరు రోడ్డుపైకి వస్తుందని, నాలాను ఎలాంటి వంకలు లేకుండా సరిచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన కోట మల్లయ్య తాను గత 35 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇల్లు వేరొకరి పేరిట మార్పు జరిగిందని, ఈ విషయమై తగు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం ఆర్ కె 6, కృష్ణ కాలనీకి చెందిన హరీష్ శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్ కె 6 లో గల సి టైప్ క్వార్టర్లకు సంబంధించి మురుగునీటి సెప్టిక్ ట్యాంక్ పగిలిన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రతినిధి సికిందర్ తన దరఖాస్తులో చెన్నూర్ లో షెడ్యూల్డ్ కులాల కళాశాల, బాలుర వసతి గృహం, బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని కోరారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన మామిడి రాజశేఖర్ దివ్యాంగుడు అయిన తాను ఇంటర్ పూర్తి చేసి ఎం. ఎల్. టి. 1 సంవత్సరం శిక్షణ పొందానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గుడి పేట గ్రామానికి చెందిన ఎంబడి జ్యోతి తన భర్త చనిపోయాడని, నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తన దరఖాస్తులో నస్పూర్ శివారులో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత ది సింగరేణి కార్మికులను మోసం చేసిన 10 ఏళ్ల బహిరంగ చరిత్ర

### కళ్ళలో మట్టికొట్టే ఇప్పుడు కల్లబొల్లి మాటలు

### ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్

**మంచిర్యాల, 11, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

కల్వకుంట్ల కవిత ది సింగరేణి కార్మికులను మోసం చేసిన 10 ఏళ్ల బహిరంగ చరిత్ర అని ఇప్పుడు కళ్ళలో మట్టికొట్టే కల్లబొల్లి మాటలు చెబుతున్నదని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ విమర్శించారు. సోమవారం అయన మాట్లాడుతూ, పది సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో ఉండి, ఈ పార్టీ అనుబంధ సింగరేణి గుర్తింపు సంఘం టిబిజికేఎస్ గౌరవాధ్యక్షురాలిగా వ్యవహరించిన కవిత, సింగరేణిని దోచి, నాశనం చేసి, ఇప్పుడు ఇంట్లో పంచాయతీ పెట్టుకుని ఎచ్ఎంఎస్ సంఘం తో పొత్తు అంటూ కల్లబొల్లి మాటలు చెబితే, కార్మికులు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. కవిత, మీ మాటలు మీకే సరిపోవని, సంవత్సరానికి 5 కొత్త బొగ్గు గనులు ఓపెన్ చేస్తామన్న మీరు, 10 ఏళ్లలో ఒక్క కొత్త గని కూడా ఎందుకు తెరవలేదనిప్రశ్నించారు. అలాగే సింగరేణి కార్మికులకు స్వంత ఇంటి కల, పర్క్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు లాంటివి గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఈ హామీలు ఎందుకు నెరవేర్చలేదని, ఇప్పుడు ఎందుకు గొంతెత్తుతున్నారని అన్నారు .రాజకీయ జోక్యం తో గత 10 ఏళ్లలో సింగరేణి నిధుల నుంఛి కార్మికుల 30 వేల కోట్లు దుర్వినియోగం చేసి, ఎమ్మెల్యేలు, మంత్రులకు 2 కోట్ల చొప్పున పంచింది టిబిజికేఎస్ సంఘం ,బిఆర్ ఎస్ పార్టీలు కాదా అని అన్నారు . గత 2023 సింగరేణి గుర్తింపు



ఎన్నికల్లో కార్మికుల తీర్పు ఈ అవినీతి ఫలితమే అని, కోల్ బెల్ట్‌లో బిఆర్ ఎస్ ఎమ్మెల్యేలను చిత్తుగా ఓడించారు. గుర్తులేదా అని అడిగారు .గుర్తింపు ఎన్నికల సంఘం పరాభవం తో 10 ఏళ్లు గుర్తింపు సంఘంగా ఉన్న టిబిజికేఎస్, చివరి ఎన్నికల్లో పోటీ కూడా చేయలేని స్థితికి చేరిందంటే అవినీతి ఎంత దారుణమో కార్మికులకు బాగా తెలుసన్నారు12/3 సెటిల్మెంట్ లో 10 ఏళ్లలో మీ ప్రభుత్వం అసలు ఏమి చేసిందని 22 వేల కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని మీరు చెబుతారు, కానీ అసెంబ్లీలో “ఒక్క కాంట్రాక్ట్ కార్మికుడు కూడా లేడని కెసిఆర్ చెప్పిన మాట మర్చిపోయారా అని అన్నారు .కాంగ్రెస్ ఘనత గొప్పదని దేశంలో ఎక్కడా లేని విధంగా కాంట్రాక్టు కార్మికులకు 5 వేల బోనస్ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వ మ న్నారు .మొన్నటికి దాకా కేసీఆర్, కవితపై తీవ్రంగా విమర్శలు చేసిన ఎచ్ ఎం ఎస్ నేత రియాజ్ ఇప్పుడు కవిత దగ్గర ఎచ్ ఎం ఎస్ ను తాకట్టు పెట్టడం కార్మికుల గౌరవానికి అవమానమ న్నారు . కవితకు సింగరేణి ఎస్టిపిపి గురించి మాట్లాడే హక్కే లేదని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ అన్నారు.

# పట్టణంలోని రాముని చెరువు , ప్రజలకు అందుబాటులో లేకుండా పోయింది

### స్వచ్ఛంద పౌర సేవ సంస్థ ప్రధాన కార్యదర్శి తులామధుసూదన్ రావు

**మంచిర్యాల, 11, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

పట్టణంలోని రాముని చెరువు ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని, దానిని ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్వచ్ఛంద పౌర సేవ సంస్థ ప్రధాన కార్యదర్శి తులామధుసూదన్ రావు కోరారు .సోమవారం స్వచ్ఛంద పౌర సేవా సంస్థ ఆధ్వర్యంలో రాముని చెరువు కట్టపైన నల్లబాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా బిజెపి నాయకుడు, స్వచ్ఛంద పౌర సేవ సంస్థ ప్రధాన కార్యదర్శి తులామధుసూదన్ రావు మాట్లాడుతూ, గత సంవత్సరం డిసెంబర్ నెలలో రాముని చెరువు యొక్క వాకింగ్ ట్రాక్ పై ఉన్న చెట్ల పొదలను తొలగించి ప్రజలు చెరువు చుట్టూ వాకింగ్ చేసుకునే విధంగా అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, దానికి కలెక్టర్ త్రీ మెన్ కమిటీ తో ఎంక్వైరీ చేయించి, జనవరి నెలలో ట్రాకు పునరుద్ధరించా లని చెట్ల పొదలను తొలగించి ప్రజలకు అందుబాటులో ట్రాక్ తేవాలని, అదేవిధంగా చెరువులో పోస్తున్న మట్టిని ఆపే విధంగా చర్యలు తీసుకొని, పోసిన మట్టిని తొల గించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చారని అన్నారు. కలెక్టర్ ఆదేశాలు ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా నేటి వరకు కూడా చెరువు చెట్ల పొదలను తొలగించకపోవడం బాధాకరమన్నారు. స్వయానా కలెక్టర్ చెబితే కూడా పట్టించుకోకపోతే ఇక జిల్లాలో ఏ అధికారి తో ఇక్కడ పరిపాలన కొనసాగుతుందని అన్నారు. అంటే ఇక్కడ పాలన పడకేసిందని అధికారులు కలెక్టర్ మాట వింటలేరని తేలిపోయిందని, కలెక్టర్ కలుగ చేసుకోవాలన్నారు . ఇప్పటికే ఈ విషయమై చాలా సందర్భాల్లో కలెక్టర్ ని కలిసిన కూడా ఫలితం లేకుండా పోయిందని, కాబట్టి తాము నిరసనలు ఎంచుకొని ప్రజాస్వామ్యుతంగా సమస్య తీవ్రత ప్రభుత్వ పెద్దలకు తెలిసే విధంగా పాలకులకు అర్థమయ్యే విధంగా కార్యక్రమాలు తీసుకుంటామని అందులో భాగంగానే నేడు నల్ల బ్యాడ్జీలతో చెరువు కట్టపై నిరసనను నిర్వహించామని అన్నారు. వాకింగ్ ట్రాక్ పునరుద్ధరించడమే కాకుండా, చెరువులోకి వచ్చే మురికి నీరుని శుద్ధి చేయడానికి సీవరేజ్ ప్లాంట్ లో ఏర్పాటు కూడా ప్రభుత్వం చేయాలని తద్వారా చెరువు పరిశుభ్రమైన నీటితో నిండి ఉంటుందని, వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం ఒక చెరువుని బాగు చేయడంలో చిత్తశుద్ధి లేకుండా పోయిందని, వెంటనే పాలకులు ఆత్మ విమర్శ చేసుకుని కలెక్టర్ రాముని చెరువు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చెరువు ప్రజలకు అన్ని రకాలుగా అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు . లేకుంటే దశలవారీగా పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి ఉద్య మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద పౌర సేవ సంస్థ అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి తులా మధుసూదన్ రావు , సంస్థ సభ్యులు రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామోజీ కొండయ్య, అధ్యక్షులు తిరుపతి,పర్వతాలు, వీరస్వామి, రాధా శ్యామ్, ప్రదీప్, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు . భారీ వర్షం పడుతున్న కూడా లెక్కచేయకుండా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# మైనర్ పిల్లలకు బైక్ ఇస్తే వారి పై వారి తల్లిదండ్రులపై చర్యలు. . . .

## రోడ్డు ప్రమాదాలతో కొన్ని కుటుంబాలు రోడ్డున పడతాయి తాండూర్ సీఐ దేవయ్య. .




**తాండూర్ ఆగస్టు 11(ప్రజా జ్యోతి)**

మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే రోడ్డు ప్రమాదాల కు దారి తీస్తాయని రోడ్డు ప్రమాదాల వల్ల కొన్ని కుటుంబాలు చిన్న భిన్నం అవుతాయని తాండూరు సిఐ దేవయ్య అన్నారు. ఆదివారం రోజున తాండూరు సిఐ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఈ మధ్యకాలంలో మైనర్ బాలుర్లు ద్విచక్ర వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని వారి వల్ల ఇంకో కుటుంబం రోడ్డున పడుతుందని మైనర్ ద్విచక్ర వాహనాలు ఇచ్చిన వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని అన్ని పత్రాలు ఉన్న వాహనాలు నడపాలని వారన్నారు వాహన ధ్రువీకరణ పత్రాలు లేని వారిపై చాలాన్లు విధిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో మాదారం ఎస్సై సౌజన్య పాల్గొన్నారు,

# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**జాడి దేవరాజ్, టియుసిఐ జిల్లా కార్యదర్శి**



**మంచిర్యాల, 11, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని ప్రభుత్వ సంస్థలు అన్ని రంగాల పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కార్పొరేషన్ లూకి తీసుకొచ్చి వేతనాలు పెంచూతమని కార్మికులకు ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని సమస్యలను పరిష్కరించాలని టియుసిఐ జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ కోరారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలోని. భవన నిర్మాణ కార్మిక సంఘం హాల్లో సోమవారం జరిగిన సమావేశంలో. ముఖ్య వక్తగా. హాజరై మాట్లాడారు . కనీస వేతనం 26 వేలు,కాంట్రాక్టు కార్మికుల రెగ్యులేషన్, భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షలు, హమాలి మోటారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు, పని గంటల పెంపుకు వ్యతిరేకిస్తూ. ఈ నెల 20 న మంచిర్యాల. జిల్లా.కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాని ప్రదర్శన జయప్రదం చేయాలని కోరారు . సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సమస్యల పరిష్కారానికి కనీస వేతన జీవన సవరిస్తానని ప్రకటించింది కానీ ప్రభుత్వం కార్మిక వర్గానికి మొండి చేయి చూపించిందన్నారు 18 నేలల తర్వాత కార్మిక శాఖ మంత్రి నియమించిందని, కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వ శుత్త శుద్ధి అర్థం చేసుకోవచ్చన్నారు . ధర్నా లో జిల్లాలో పనిచేస్తున్న సంఘటిత అసంఘటిత కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని ఈ ధర్నాను ప్రదర్శన జయప్రదం చేయాలని కోరారు . ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు. చాప్పిడి మల్లేష్. జిల్లా సహాయ కార్యదర్శి. పి. మల్లేష్.. ప్రగతిశీల భవనిర్మాణ అడ్డ కార్మిక సంఘం అధ్యక్షుడు చదువుల దేవయ్య, కార్మిక సంఘాల నాయకులు. ఎన్ శ్రీనివాస్. రమేష్. ఏం సదానందం . సూరయ్య.తదితరులు పాల్గొన్నారు.

# జోన్ లెవెల్ బెస్ట్ క్లబ్ గా తాండూర్ వాసవి క్లబ్

## ఉత్తమ కార్యదర్శిగా మాదూరి. . .

**తాండూర్ ఆగస్ట్ 11 (ప్రజా జ్యోతి)**

జోన్స్థాయి ఉత్తమ క్లబ్ గా తాండూర్ వాసవి క్లబ్ ఎంపికై అవార్డు గెలుచుకున్నది ఆదివారం రాత్రి మంచిర్యాల కేంద్రంలోని విశ్వనాథ ఆలయం కాలక్షేప మండపంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుల ఆదేశానుసారం జోన్ సోషల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు ఆసిఫాబాద్ తాండూర్ బెల్లంపల్లి మందమరి రామకృష్ణాపూర్ క్లబ్ లలో ఉత్తమ క్లబ్ గా తాండూర్ ఎంపికై అవార్డును గెలుచుకున్నది ఉత్తమ కార్యదర్శిగా తాండూర్ వనిత సింధూర్ క్లబ్ కార్యదర్శి కోడిప్యాక మాదూరి ఎన్నికై అవార్డును అందుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ అధికారి వాసవియన్ కలికోట శ్రీనివాస్ అబ్జర్వర్ గా కొంకుముట్టి వెంకటేశ్వర్లు గౌరవ



అతిథిగా జిల్లా వైస్ గవర్నర్ పుల్లూరి బాల్మోహన్ కార్పొరేట్ వైస్ చైర్మన్ వాసవియన్ గోల్డెన్ స్టార్ కే సంతోష్ కుమార్ కార్యక్రమా నిర్వాహకురాలు జోన్ చైర్మన్ మేడి లావణ్య రాము తాండూర్ వాసవి క్లబ్ అధ్యక్షులు మధుసూదన్ కార్యదర్శి మని కృష్ణ కోశాధికారి మహేష్ బాపూజీ చంద్రశేఖర్ గణేష్ రవీందర్ పాల్గొన్నారు.

# ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. . .

## బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ కు శాలువాలతో సన్మానం సన్మానించిన ఆదివాసి కూలవార సేవ సంఘ నాయకులు. .

**తాండూర్ ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)**

బెల్లంపల్లి నూతన సబ్ కలెక్టర్(రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్)గా బాధ్యతలు స్వీకరించిన మనోజ్ కుమార్ ని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించడం జరిగింది..అలాగే తాండూర్ మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని వివరించడం జరిగింది..ఈ యొక్క కార్యక్రమంలో ఆదివాసీ కొలవార్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండిగ రవీందర్, తాండూర్ మండల అధ్యక్షులు గోలిశెట్టి బాపు, ఆదివాసీ కొలవార్ సేవా సంఘం జిల్లా నాయకులు యపాల సమ్మయ్య, గడ్డం మణికుమార్ మండల నాయకులు ఊరడి మహేష్, అరికిల శంకర్, టేకం రాజయ్య తదితరులు పాల్గొన్నారు..



# కేజీబీవీలోని విద్యార్థినిలు ఎదురుకుంటున్న ఫంగళ్ ఇన్ఫెక్షన్ సమస్యను పరిష్కరించాలి

**మంచిర్యాల, 11, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించాలని కేజీబీవీలోని విద్యార్థినిలు ఎదురుకుంటు న్న ఫంగళ్ ఇన్ఫెక్షన్ సమస్యను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ ) మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్ కోరారు.సోమవారం మంచిర్యాల జిల్లా ఎస్ ఎఫ్ ఐ కమిటి తాపున జిల్లా కలెక్టర్ కుమార్ దీపకే కు వినతిపత్రం ఇచ్చారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ లను ఉన్నత అధికారులు తక్షణమే సందర్శించాలని డిమాండ్ చేశారు . మంచిర్యాల జిల్లా జైపూర్(మ)కేజీబీవీలోని(భీమరం)కేజీబీవీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో చదువు కుంటున్న విద్యార్థినీలు సుమారు 30 మందికి పైగా విద్యార్థినిలు ఫంగళ్ ఇన్ఫెక్షన్ భారీన పడి చాలా ఇబ్బందులతో బాధపడుతున్నారని జిల్లా కలెక్టర్ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు .గత కొంత కాలంగా కొంత మంది పిల్లలకు ఇన్ఫెక్షన్ ఎక్కవ అవ్వడంతో తీవ్రమైన నొప్పితో విపరీతమైన మంట తట్టు కోలేక ఏడుస్తూ ఇబ్బందులు పడుతున్నారని, కొంత మంది విద్యార్థినిల తల్లదండ్రు లు వైద్యం చేయించదానికి ప్రైవేట్ గా వెళ్లినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు . ట్రీట్మెంట్ తీసుకోని మళ్ళీ హాస్టల్ వచ్చిన తర్వాత ఇన్ఫెక్షన్ ఎక్కువ అవ్వడంతో ఎవరికీ చెప్పాలో అర్థం అవ్వక విద్యార్థినిలు



సతమతమవు తున్నారని, ప్రస్తుతం ఈ సంవత్సరం చదువుతున్న 10వ తరగతి విద్యార్థినిలు కూడా ఈ సమస్య తేలేత్తడంతో సరిగా చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నారని, రోజు రోజుకి చాలా అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకి గురవుతున్నారు కావున తక్షణమే జిల్లా కలెక్టర్ , కేజీబీవీ డిపార్ట్మెంట్ అధికారులు హాస్టల్ ను సందర్శించి విద్యార్థినిల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని ఇన్ఫెక్షన్ కి సంబంధించి మెరుగైన వైద్యం అందించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా కమిటిగా కలెక్టర్ కను కోరడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్ తో పాటు నస్పూర్ నిక్షిత తదితరులు పాల్గొన్నారు.

# వర్షం పడితే ఇళ్లల్లోకి నీరు చేరి ఇబ్బందులు

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు

## బోయపల్లి ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కి వినతి

**తాండూర్ ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)**

తాండూర్ మండలం బోయపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ సమస్యలను పరిష్కరించాలని తాండూరు మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ కి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ కాలనీ లో వర్షం పడితే ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బోయపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ సర్వీస్ రోడ్ కి కిందికి ఉండడం వల్ల మరియు నీరు వెళ్లే మార్గంలో ప్రైవేట్ వ్యక్తుల ఫామ్హౌస్ ఉండడంవల్ల వర్షపు నీరు మోరీ లోకి వెళ్లకుండా ఇండ్లలోకి వస్తున్నాయని తెలిపారు మండల స్థాయిలో ఉన్న ఉన్నత అధికారులు సందర్శించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.స్పందించిన ఎంపీడీవో సమస్య పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# లాభాలు ప్రకటించి సింగరేణి కార్మికులకు 35 శాతం వాటా చెల్లించాలి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ తుమ్మల రాజారెడ్డి



మంచిర్యాల, 11, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

సింగరేణి యాజమాన్యం వెంటనే సిన్గరేనికి వచ్చిన లాభాలను ప్రకటించి కార్మికులకు 35 శాతం వాటా చెల్లించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు .శ్రీరాంపూర్ ఓ పెన్ కాస్ట్ లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ తుమ్మల రాజారెడ్డి జెండా ఆవిష్కరించడం జరిగింది. .జిల్లా సిఐటియు కార్యదర్శి దుంపల.రంజిత్ మందమరి ఏరియా అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, సిఐటియు ఐక్యత పోరాటం అనే నినాదం నుంచి ఆవిర్భవించిందని, సమస్యలపై అవగాహన కల్పిస్తూ సమస్యల పరిష్కారంకోసం అన్ని కార్మిక సంఘాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి యాజమాన్య ప్రభుత్వాలపై పోరాటం చేయడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. సింగరేణిలో గత ఆర్థిక సంవత్సరం గడిచి ఐదు నెలలు గడవడానికి వస్తున్న యాజమాన్యం లాభాలు ప్రకటించకపోవడం సంస్థ ఆర్థిక పరిస్థితిపై కార్మికుల అనుమానాలు రేకెత్తే అవకాశం ఉన్నందున వెంటనే లాభాలు ప్రకటించాలని, గత ఆర్థిక సంవత్సరం సంస్థ అభివృద్ధి కోసం పక్కకు పెట్టిన నిధులతో ఎంత మేరా అభివృద్ధి చేశారో కార్మికులకు చెప్పాలన్నారు. సింగరేణి కార్మికులు మార్పు కావాలని కోరుకున్న సింగరేణిలో ఉన్న ఏఐటియుసి గుర్తింపు సంఘం లాభాల ప్రకటనపై మీన మేషాలు లెక్కించడం ఎందుకని ప్రశ్నించారు . వెంటనే అన్ని కార్మిక సంఘాలతో ఐక్య పోరాటాలకు పిలుపునివ్వాలని అన్నారు. అనంతరం వాస్తవ లాభాలు ప్రకటించాలని కోరుతూ కార్మికులచే సంతకాల సేకరణ చేసి వినతిపత్రం మేనేజర్ కు ఇచ్చారు .దానిని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు కూడా పంపించమని కోరారు . ఈ కార్యక్రమం లో సిఐటియు యూనియన్ బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్ వెంగళ శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ శ్రీపతి బానేస్ , ాకోన వోదేలు, జగన్మోహన్ రెడ్డి, మేల్లం శ్రీధర్, సిరికొండ శ్రీనివాస్, మహేందర్ ,రాజేశం పాల్గొన్నారు .

# సింగరేణి డిస్పెన్సరీలో రక్త పరీక్షల మిషన్, ఎక్సరే విభాగాలను రిపేరు చేపించి ప్రజల ప్రాణాలను రక్షించాలి...



బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్

వాంకిడి,ఆగస్టు 11( ప్రజా జ్యోతి)

కొమురం భీం జిల్లా రెబ్బెన మండలం గోలేటి సింగరేణి డిస్పెన్సరీ నీ సందర్శించిన బిజెపి బృందం జీఎం కి వినతి పత్రం ఇచ్చిన అనంతరం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ గారు మాట్లాడుతూ గత రెండు నెలలుగా అధికారుల నిర్లక్ష్యంతో రక్త పరీక్షల యంత్రం, ఎక్సరే యంత్రం చెడిపోయి మరమ్మతులకు నోచుకోవడం లేదని సింగరేణి జిఎం కార్యాలయం పక్కనే ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు ఆసుపత్రికి వచ్చే రిటైర్డ్ కార్మికులు. వృద్ధులు చిన్నపిల్లలు, షుగర్ పేషంట్స్. వర్షాకాలం కావడంతో మలేరియా. టైఫాయిడ్. డెంగ్యూ సీజనల్ వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన మందులు ఇవ్వాల్సి ఉంటుందని గని ప్రమాదాలు జరిగినప్పుడు వచ్చే బాధితులు కు ఎక్స్రే తీసి దానికి సంబంధించిన వైద్యం చేయాల్సి ఉంటుందని ఇక్కడున్న టెక్నీషియన్స్ ని బెల్లంపల్లికి పంపించడంతో ఇతర టెస్టులు లేకపోవడంతో సరైన వైద్యం అందకపోవడంతో 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంచిర్యాల కి వెళ్లడం జరుగుతుందని. సింగరేణి అభివృద్ధికి కష్టపడుతు కోట్లాది రూపాయల లాభాలను సంపాదించి పెడుతున్నారని సింగరేణి. కాంట్రాక్ట్ కార్మికులు. సింగరేణికి భూములు ఇచ్చిన భూ నిర్వాసితుల కుటుంబాలకు సరైన వైద్యం అందడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగాతిన యంత్రాలను రిపేర్ చేపించి టెక్నీషియన్స్ ని అందుబాటులో ఉంచి సరైన మందులు ఇచ్చి వైద్యం అందుబాటులోకి తీసుకు వచ్చి ప్రజల ప్రాణాలను రక్షించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై కృష్ణకుమారి నాయకులు చేపూరి నవీన్ గౌడ్, కొమరవెల్లి రామకృష్ణ, ఆవుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

వాంకిడి ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)

వాంకిడి మండలంలోని జైత్పూర్,తేజాపూర్ గ్రామాల్లో సోమవారం డ్రగ్స్ పై గ్రామస్తులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు వాంకిడి ఎస్సై(2) తులసి రామ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వాంకిడి ఎస్ఐ తులసిరాం,ఏఎస్ఐ పోశెట్టితో కలిసి మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ మాట్లాడారు.

# ఏరియాలో సమన్వయ సమావేశాలు - జిఎం దేవేందర్..



మందమర్రి , ఆగస్టు 11(ప్రజాజ్యోతి) :

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఏరియా జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మంగళవారం నుండి సుమారు వారం రోజుల పాటు ఏరియాలోని గనులు, డిపార్ట్మెంట్ లపై నిర్వహించనున్న సమన్వయ సమావేశాల గురించి సమీక్షా సాగింది. సమావేశంలో 2024-25 సంవత్సరంలో కంపెనీ సాధించిన అంశాలు, 2025-26 సంవత్సరంలో కంపెనీ లక్ష్యాలు సాధించిన వివరాలు. భూగర్భ గనులలో యంత్రాల వినియోగం పనితీరు. ఉద్యోగుల హాజరు, సంస్థలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు ఎదుర్కొంటున్న సవాల్ ను, లక్ష్యాలను సాధించడానికి ప్రణాళికను రూపొందించడం, ప్రేరణతో ముందుకు సాగాలనే అంశాల గురించి చర్చించినట్లు ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఇ.డి కిరణ్ కుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, పి.ఓ శంకర్, బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత పొగాకు ప్యాకెట్ల పట్టివేత...

తాండూర్ ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)

తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రోజున నిషేధిత గుట్కా పొగాకు ప్యాకెట్లను పట్టుకున్నట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం సోమవారం సాయంత్రం రేపల్లెవాడ సమీపంలో వాహన తనిఖీ చేస్తుండగా మారుతి వ్యాన్ అనుమానంతో తనిఖీ చేయడం జరిగిందన్నారు. అట్టి తనిఖీ నిర్వహిస్తుండగా కార్ వెనుకాల సుమారు 40,000/రూ విలువగల నిషేధిత పొగాకు ప్యాకెట్లు లభ్యమైనట్లు ఎస్సై తెలిపారు .ఆదిలాబాద్కు చెందిన సయ్యద్ అదిల్, సయ్యద్ ఫయాజ్ ,రాజు అనే ముగ్గురు వ్యక్తులు ఈ నిషేధిత పొగాకు ఉత్పత్తుల బ్యాగులను మంచిర్యాలకు తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు వారిని పట్టుకొని పూర్తిస్థాయిలో విచారించి తదుపరి చర్య కొరకు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, మంచిర్యాల్ కు అప్పజెప్పడం నమోదు జరిగిందని ఎస్ఐ తెలిపారు.



# బాధితులు వెంటనే ఆన్ లైన్ లో ఫిర్యాదు చేయాలి

షెడ్యూల్డ్ కులముల జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్

కాగజ్ నగర్ టౌన్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి ):

దళితుల భూములను ఎవరు ఆక్రమించకూడదని, ఆక్రమణ జరిగితే సంబంధిత దళిత బాధితులు వెంటనే కమిషన్ వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని షెడ్యూల్డ్ కులముల జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల సంతోష్ ఫంక్షన్ హాల్ కు విచ్చేసిన కమిషన్ సభ్యులకు కాగజ్ నగర్ డి.ఎస్.పి. రామానుజం, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, మండల తహసిల్దార్ మధుకర్ పుష్పగుచ్చాలు, మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జాతీయ కమిషన్ సభ్యులు పాత్రికేయులతో మాట్లాడుతూ దళిత భూముల ఆక్రమణకు పాల్పడితే సంబంధిత బాధితులు కమిషన్ వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ ద్వారా దళితులకు సత్వర న్యాయం జరుగుతుందని, అణగారిన వర్గాల సంక్షేమం కోసం కమిషన్ కృషి చేస్తుందని తెలిపారు. దళిత బాధితులు అన్యాయానికి గురైన సందర్భంలో న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారని, సత్వర న్యాయం అందడం లేదని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ ఆర్టికల్ 338 ద్వారా షెడ్యూల్ కులాల కమిషన్ కు విశేష అధికారాలను అందించారని, తద్వారా కనగారిన వర్గాలకు ఎలాంటి అన్యాయం జరిగిన కమిషన్ సత్వరమే స్పందించి దళితుల పక్షాన అండగా నిలుస్తుందని తెలిపారు. దళితుల భూములు ఆక్రమణకు గురైనా, ఉద్యోగ పదోన్నతులు, నియామకాల విషయంలో అన్యాయం జరిగినా, వివక్షకు గురైనా బాధితులు జాతీయ కమిషన్ కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సివిల్ న్యాయస్థానానికి ఉన్న అధికారాలు జాతీయ కమిషన్ కు ఉంటాయని తెలిపారు. కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి భూమికి సంబంధిత ఫిర్యాదులే అధికంగా వస్తున్నాయని, ఈ ప్రాంతంలో ఎక్కువగా లావుని పట్టా భూములు ఉన్నందున ఇతరులు ఆక్రమిస్తున్నారని, ఈ కారణంగా సంబంధిత అణగారిన వర్గాలు కమిషన్ ను ఆశ్రయిస్తున్నారని, ఈ విషయమై గతంలో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లా అధికారులకు పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ అణగారిన వర్గాలు, దళితుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సి.ఐ. కుమారస్వామి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ వసతి గృహాల సంక్షేమ అధికారులు, ఎస్.ఐ.లు సుధాకర్, సురేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కొమరం భీం జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 ప్రజా జ్యోతి

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్



వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన పేట తిరుపతి తన పేరిట గల పట్టా భూమిని సింగరేణి సంస్థ భూసేకరణ చేసినందున ఇట్టి భూమిలోని 324 నీలగిరి చెట్లకు సంబంధించిన నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్-టి మండలం డోర్ పల్లి గ్రామానికి చెందిన దుర్గం బుషి తన పేరిట చింతల మానేపల్లి మండలం రణవెల్లి గ్రామ శివారులో గల లావుని పట్టా భూమిని వేరొక వ్యక్తి



అక్రమంగా పట్టా పొందాడని, అట్టి పట్టాను రద్దుచేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతల మానేపల్లి మండలం బూరేపల్లి గ్రామానికి చెందిన వడాయి సునీత తాను పదవ తరగతి చదివానని, తనను బూరెపల్లి గ్రామానికి డీలర్ గా నియమించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహేగాం మండలం కమ్మర్ పల్లి గ్రామానికి చెందిన షాజియా బేగం తన భర్త తాతల పేరిట గల భూమిని తమకు తెలియకుండా పట్టా మార్పిడికి ప్రయత్నిస్తున్నందున నిలుపుదల చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెంచికల్ పేట మండలం ఎల్కపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి పెద్ద పెంటయ్య తాను సాగు చేస్తున్న ప్రభుత్వ భూమిని లావుని పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ టి మండలం డోర్ పల్లి గ్రామానికి చెందిన జాడి విఠల్ తన కుమారుడికి 9వ తరగతిలో ఏదైనా గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్-టి మండల కేంద్రానికి చెందిన దద్ది బుజ్జి తాను సిర్పూర్ టి శివారులో సాగు చేస్తున్న భూమికి పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు సందర్భంగా కొమురం భీం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు

# శాంతియుత నిరసన లను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

## ఢిల్లీ ధర్నాలో గళమెత్తిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

మంచిర్యాల, 11, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):





దేశంలో జరుగుతున్న ఓటు చోరీ, ఎన్నికల లోపాలపై రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఢిల్లీలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యాలయ ముట్టడింపు క్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా అగ్ర నేతలను పోలీసులు అరెస్టు చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కూడా పాల్గొన్నారు .ప్రధాని మోడీ నిరంకుశ పాలన, పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని సర్కార్ నడిపిస్తున్న తీరును పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తీవ్రంగా విమర్శించారు. దేశంలో అనేక ప్రాంతాల్లో ఓటు చోరీ జరుగుతోందని, అన్యాయాలు, అక్రమాలు, అవకతవకలతో బీజేపీ పాలన కొనసాగుతోందని, శాంతియుత నిరసన లను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, రాబోయేది కాంగ్రెస్ పాలనే అని ప్రజాస్వామ్యాన్ని కాపాడే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని ఎంపీ వంశీకృష్ణ అన్నారు .ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# 62 వ సారి రక్తదానం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

కాసిపేట ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)

ఎన్నోసార్లు రక్తదానం చేయడంతో పాటు తన విద్యార్థులు, మిత్రులు, బంధువులతో రక్తదానం చేయిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు ఈ ప్రభుత్వ ఉపాధ్యాయుడు. మండలంలోని ట్యాంక్ బస్తీకి చెందిన సి. బాబ్జి మండలంలోని ధర్మారావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం మంచిర్యాల వాలంటరీ బ్లడ్ బ్యాంక్ లో 62వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేశాడు. తనతో పాటు తన మిత్రుడు, జర్నలిస్ట్ అయిన కూకట్ల రాజేష్ తో సైతం రక్తదానం చేయించాడు. ఇప్పటికే మూడుసార్లు ప్లేట్లెట్స్ ఇవ్వడంతో పాటు 62 సార్లు రక్తదానం చేసి తన సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్నాడు. గతంలో జిల్లా కలెక్టర్ తో అవార్డు పొందిన ఈ ఉపాధ్యాయుడు పాఠాలు బోధించడంతోపాటు పలువురు యువకులతో రక్తదానం చేపించడం, అవగాహన కార్యక్రమాల్లో ముందు ఉండటంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరి మన్ననలు అందుకుంటున్నాడు. ఆదర్శముగా నిలుస్తున్నాడు.




# ఎట్టకేలకు మండలం మీదుగా భారీ వాహనాలకు అనుమతి.

ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కృషి

అటవీశాఖ అధికారుల ప్రయత్నం

భూమాచారి, బద్రీనాయక్ ల దీక్ష

జన్నారం,ఆగస్టు11(ప్రజాజ్యోతి)

ఎట్టకేలకు కవ్వాల్ టైగర్ జోన్ లోని జన్నారం మండలం మీదుగా భారీ వాహనాలను అనుమతిస్తున్నట్లు సోమవారం రోజున ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఎన్నో సంవత్సరాలుగా మండల వాసులు ఎదురుచూస్తున్న కల నెరవేరింది.

**భారీ వాహనాలకు అనుమతి.డి.ఎఫ్.ఓ శివ్ ఆశిష్ సింగ్**

కవ్వాల్ టైగర్ జోన్ లోని జన్నారం మండలం మీదుగా భారీ వాహనాలను అనుమతిస్తున్నట్లు సోమవారం రోజున ఉత్తర్వులు జారీ అయినట్లు మంచిర్యాల జిల్లా డి.ఎఫ్.ఓ శివ్ ఆశిష్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల ,నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల అటవీ శాఖ అధికారులు గత కొన్ని సంవత్సరాలుగా తయారు చేతున్న నివేదికను స్టేట్ వైల్డ్ లైఫ్ బోర్డుకు పంపిస్తున్నామని, ఈ నెల నాలుగున జరిగిన రాష్ట్ర వణ్య ప్రాణి



బోర్డు సమావేశంలో భారీ వాహనాలను అనుమతించాలని అటవి శాఖ మంత్రి ,ఎమ్మెల్యేలు,బోర్డు చైర్మన్లు ,అటవీ శాఖ ఉన్నత అధికారులు కలిసి తీర్మానం చేసినట్లు తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు జన్నారం మండలం మీదుగా భారీ వాహనాలను అనుమతించబడునని రాత్రి 9 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు వన్యప్రాణులకు సంరక్షణ దృష్ట్యా భారీ వాహనాలను అనుమతించబడమని తెలిపారు తబలాపూర్ ఇంధనపెల్లి పొండవాపూర్ కొత్తగూడెం చెక్ పోస్ట్ ల వద్ద రవాణా వాహనాలకు 150 కార్లు జీపులకు 50 రూపాయలు ప్రవేశ రుసుము ఉంటుందని తెలిపారు. భారీ వాహనాలను అనుమతించేది రెండు రోజుల్లో తెలియజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎఫ్.ఆర్.ఓ లు సుష్మ రావు,శ్రీధరా చారి,దయాకర్ పుర్క, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు

**మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

జన్నారం మండలం మీదుగా భారీ వాహనాలను అనుమతించడం లేదని ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దృష్టికి జన్నారం మండల వాసులు పలుమార్లు తీసుకెళ్లగా,తప్పని సరిగా జన్నారం మండలం మీదుగా భారీ వాహనాల అనుమతికి కృషి చేస్తానని మాట ఇచ్చారు.

# యువత స్వయం ఉపాధి వైపు వెళ్లాలి

## జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు

జైపూర్: ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)

జైపూర్ మండల కేంద్రంలో సూపర్ మార్కెట్ ను సోమవారం ఏసిపి వెంకటేశ్వర్లు ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివిన యువత ఉద్యోగాలు



రాకుంటే చెడు మార్గాల వైపు వెళ్ళద్దని స్వయం ఉపాధి వైపు వెళ్లి అభివృద్ధి చెందాలని తెలియజేశారు.జైపూర్ గ్రామంలో సూపర్ మార్కెట్లు ప్రారంభించడం చాలా సంతోషమని అన్నారు. సింగరేణి పవర్ ప్లాంట్ లోని ఉన్న అనేకమంది కార్మికులకు మండలంలో ఉన్న వివిధ గ్రామాల ప్రజలకు సూపర్ మార్కెట్ సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఇతర కిరాణా షాపుల్లో ఉండే ధరల కన్నా సూపర్ మార్కెట్లో ధరలు తక్కువగా ఉంటాయని క్వాలిటీని తప్పకుండా పాటించాలని షాప్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు అంబల్ల రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్ మాజీ సర్పంచ్ రంగన్న మాజీ ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి,వార్డ్ మెంబర్లు శ్రావణ్ రమేష్ శ్రీనివాస్ లింగన్న ఇతర నాయకులు అనిల్ షాప్ నిర్వాహకులు సోదరి శ్రీనివాస్ సోదరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వైభోత్సవంగా ప్రజాజ్యోతి ఛానెల్ లోగో ఆవిష్కరణ

## ప్రజాజ్యోతి పత్రిక, ఛానెల్ ప్రజల సమస్యలను ప్రపంచానికి చేరవేయడంలో అన్నింటిలో ముందుంది: నారాయణ

**ఆసిఫాబాద్: అగస్టు 11 (ప్రజాజ్యోతి)**

దేశప్రజలను అన్ని రంగాల్లో చైతన్యం చేస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ సమాజాన్ని మేల్కొపడానికి సామాన్య నిరుపేద పాత్రికేయులని ప్రజాజ్యోతి పత్రిక, ఛానెల్ ప్రజల సమస్యలను ప్రపంచానికి చేరవేయడంలో అన్నింటిలో ముందుందని వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ అన్నారు. జర్నలిస్టుల వృత్తిని కొనియాడారు.కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజాజ్యోతి మీడియా పాత్రికేయుల సతీష్ గౌడ్,కిషోర్,కె. సురేష్, భీం రావు. ఇతర మీడియా పాత్రికేయులు తిరుపతి, శంకర్.పలు నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాజ్యోతి న్యూస్ ఛానెల్ లోగోని ఆయన ఆవిష్కరించారు.తమమే జర్నలిస్టులకు ఇవ్వకున్నా పాత్రికేయులు ఆశ పడకుండా నిరంతరం తమ చిన్నపాటి కార్యక్రమాలను రాస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టులంతా ఐక్యమత్యంగా ఉండాలని అప్పుడే తమ హక్కులను సాధించు కుంటారని అన్నారు.పాత్రికేయులకు హక్కుల సాధనలో తమ వంతు కృషి సహాయసహకారాలు అందజేస్తామని తెలిపారు. నేటి జర్నలిజంలో ప్రతిఒక్కరు రకరకాల పేర్లతో జర్నలిస్టులం అంటూ జర్నలిస్టుల ప్రతిష్టకు నిజమైన జర్నలిస్టుల విధులకు భంగం కలిగిస్తున్నారు.పాత్రికేయులు ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నట్లుగా అక్షరాలు రానోళ్లు సైతం ఈ మధ్యకాలంలో పాత్రికేయులుగా చలామణి అవుతున్నారని గుర్తు చేశారు. అలాంటి వారిని గుర్తించి మీడియా సంస్థలు పాత్రికేయులకు న్యాయం చేయాలని కోరారు. ఒకరు పరిచయంతో మరొకరు మరొకరి పరిచయం తో ఇంకొకరు ఇంకొకరి పరిచయం తో మరొకరు ఇంకొకరు మరొకరు ఇలా రోజురోజుకు పాత్రికేయులుగా లెక్కలేనన్ని మీడియా సంస్థల పేర్లతో పాత్రికేయులం అంటూ వచ్చిన కొన్ని రోజులకే వారితో పాటుగా వృత్తిని నమ్ముకుని బతుకుతున్న నిజమైన పాత్రికేయులను సైతం ప్రజలు నమ్మలేని మాదిరిగా మీడియా పాత్రికేయుల పరిస్థితి ఏర్పడిందని భావించారు.

### కలాంతో దేశ ప్రజల రక్షణకు మారుమూల ప్రాంతాల్లో భారత సైనికులుగా..పాత్రికేయులు

కలాంతో దేశ ప్రజలకు సామాన్య జనానికి ఎక్కడో అంతరించి పోతున్న సమస్యల వలయంలో చిక్కుకున్న కొట్టుమిట్టాడుతున్న ప్రజల కష్టాలను వెలుగులోకి తెచ్చేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కష్టపడే పాత్రికేయులు ప్రజల రక్షణకు మారుమూల ప్రాంతాల్లో భారత సైనికులుగా..పాత్రికేయులు నిలుస్తున్నారు. ఇలాంటి పాత్రికేయులను ప్రభుత్వం గుర్తించి తగిన గుర్తింపు ప్రోత్సాహకాలను నింపాలని తెలిపారు.సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు తమ వార్తలతో మేల్కొలపడానికి వర్కింగ్ జర్నలిస్టులు కీలకం అన్నారు. ఇలాంటి జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోతుందని మనోవేదనను చెప్పుకొచ్చారు.సమాజంలో అస్సలు మీడియా, పాత్రికేయులు లేకపోతే దేశంలో ఏం జరుగుతుందో ఊహించుకుంటేనే భయమేస్తుందని ప్రతి ఒక్కరు అందరూ ఆలోజింప చేసుకోవాలన్నారు. యావత్ మీడియా పాత్రికేయులు చిన్నపాటి ఏ సంఘటన చోటుచేసుకుందని తెలిసిన నిమిషాల్లో అక్కడకు




చేరుకుని బాహ్య ప్రపంచానికి తెలియజేసేవారే పాత్రికేయులన్నారు.దేశ ప్రపంచ నలుమూలల ఏం జరుగుతున్నా తాజా సమాచారాన్ని సేకరించి దానిని దేశ ప్రపంచానికి తెలియజేసేవారే కేవలం పాత్రికేయులన్నారు. అలాంటి పాత్రికేయులకు నేడు గౌరవం లేదని బాధ



కలుగుతుంది. పవిత్రమైన పాత్రికేయుల ప్రెస్ అనే పదాన్ని గుర్తుతెలియని వ్యక్తులు రాసుకుని ద్విచక్రవాహనలపై అతికించుకుని తిరుగుతుంటే వృత్తిలోనే జీవిస్తున్న జీవితాన్ని అంకితం సమర్పిస్తున్న పాత్రికేయులకు గుర్తింపు తగ్గొస్తుందన్నారు. సొసైటీలో ఫోర్త్ పిల్లర్ గా ఉన్న పాత్రికేయులు వహించే నైతిక బాధ్యత, దేశ సంరక్షణ సైనికులతోపాటు సమానంగా పాత్రికేయులు చేస్తున్నారనడంలో సందేహం అక్కర్లేదన్నారు.

### అవినీతి అక్రమాలపై ఉక్కుపాదంమోపే

అవినీతి అక్రమాలపై ఉక్కుపాదం మోపే పాత్రికేయులకు నేటికి నాటికి ఎన్నటికి రక్షణ భద్రత విషయంలో ఎవరు మాట్లాడ లేక పోవడంతో అలాంటి పాత్రికేయులు లేకుండా పోతున్నారని తెలిపారు. అలాంటి పాత్రికేయులకు సమాజంలో గౌరవ పదాన్ని ప్రోత్సాహాన్ని అందిస్తేనే దేశం ప్రపంచంలో అవినీతి అక్రమాలకు తావులేకుండా అలాంటి




పాత్రికేయులు ముందుగా వస్తారని నిరంతరం కలాం పోరాటంతో అవినీతి అక్రమ భూ కబ్జాలను మటుమాయం చేస్తారన్నారు. ప్రపంచంలో అవినీతి పరులకు మీడియా, పాత్రికేయులంటే గుబులు పుట్టాలని అలాంటి వ్యాపారాలు చేయడానికి ఆవడా దూరం పోవాలని వణుకు పుట్టించే వాడే నిజమైన నిక్కర్సైన పాత్రికేయులు..అవినీతి, అక్రమ, భూ కబ్జాలు, ఇతర చట్టవిరుద్ధాలకు అడ్డుకట్ట వేయాలని వేసే పాత్రికేయులు లేకపోతే ప్రపంచంలో పుట్టగొడుగుల్లా భారీ కుంభకోణాలు అక్రమాలు భూ కబ్జాలు పెట్రేగి పోతాయన్నారు. నేడు దేశ ప్రజలు అవినీతి అక్రమాలకు భూ కబ్జాలకు గురి కాకుండా కొందరు నిద్రపోతున్నారంటే కేవలం పాత్రికేయులే అనొచ్చు అన్నారు.

### దేశానికి రక్షణగా ప్రజా సమస్యలపై బానిసగా వలయంగా పాత్రికేయులు

అన్నయ్య, తమ్ముడు నిండునూరేళ్లు చల్లగా ఉండాలని, అక్క చెల్లి రాఖీ కడితే దేశానికి రక్షణగా ప్రజా సమస్యలపై బానిసగా వలయంగా దేశ అవినీతి నిర్మూలనకు కలాం అనే పోరాటాన్ని రాఖీ అనే కవచ్చాన్ని సామాన్య ప్రజలకు కలాం రూపంలో చూపిస్తూ ప్రజల సమస్యలే తమ సమస్యలు అని కుటుంబ పెద్దగా అభం శుభం తెలియని కుటుంబాలకు అన్ని విధాలుగా నేనున్నానంటూ తోడుండే వారే పాత్రికేయులు.ఇలాంటి వారిని తోడుగా ఉన్న పాత్రికేయులపై కొందరు దుండగులు దాడులతో వీలైతే అక్రమ కేసులతో కావాలనే ఎక్కడో ఒక కాడ ఇరికించి అక్రమ కేసులు, దాడులకు పన్నాగాన్ని పన్నుతు పాత్రికేయులను ఇబ్బందులకు గురిచేసే అలాంటి దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కలాంతో శక్తి సామర్థ్యాలు, సైనిక బలం, అత్యాధునిక టెక్నాలజీ ఇలా సమస్త వివరాలు ప్రపంచ దేశాలకు సరికొత్త కోణంలో తెలిపేది పాత్రికేయులే.. సైనికులు తుపాకీతో దేశానికి రక్షణ అయితే.. పాత్రికేయులు తన పదునైన కలాంతో సమాజానికి,సామాన్య ప్రజా నికానికి రక్షణ వలయంగా నిలుస్తున్నారన్నారు. ప్రభుత్వాలు, పాలకులు.. ఎలా దేశాన్ని పాలిస్తున్నారో ప్రజలకు వివరంగా తెలిపేది..ఓకేఒక్కరు వర్కింగ్ మీడియా, పాత్రికేయులు..అలాంటి పాత్రికేయులకు నేటి సమాజంలో అనుక్షణం క్షణక్షణం రక్షణ లేకుండా పోతుంది, పోయింది.వార్త సేకరణలో పాత్రికేయులు అసువులు బాసిన సందర్భాలు లేకపోలేదు.

### వాస్తవమే వాయు సేనైనా పాత్రికేయులు

కొన్ని సందర్భాల్లో వాస్తవాలను చిత్రీకరణ చేసేటప్పుడు పాత్రికేయులు గాయాల పాలైన వాయు సేనలా కలాన్ని ముందుకు సాగిస్తున్నారు.ప్రపంచ వాస్తవాలను తెలియజేస్తున్నందుకు.. దుండగులు అడపాదడపా చేస్తున్న దౌర్జన్య దాడులు పెరుగుతున్నాయి.మీడియా యాజమాన్యాలకు,పాత్రికేయులకు జీతభత్యాలు లేకుండా పస్తులుండి దేశంలో జరిగింది. ప్రపంచానికి తేలిపే వారే పాత్రికేయులు..నేటి నాటి సమాజంలో మీడియా రంగంలోకి రావడానికి యువత చెప్పగానే వెనుకడుగు వేస్తున్నారు.పాత్రికేయులు, మీడియా రంగం ఉన్నవారితోనే, మచ్చుతెచ్చే వారితోనే అంతంఐ పోతుంది.రోజురోజుకు మీడియా,పాత్రికేయుల పరిస్థితి దారుణంగా వేధిస్తుంది. ఒకేలా ఉందని నకిలీ మచ్చ రాజ్యం ఏలుతుంది. విలువలను, ప్రజల సమస్యలను, సమాజం,దేశం కోసం ఆలోచించి పనిచేస్తున్న మీడియా,పాత్రికేయులు పరిస్థితిని ఇకనైనా మార్చాలి జీతభత్యాలు ఇవ్వాలి.

### పాత్రికేయులకు ఉన్న సమస్యలు తీరక ఇప్పుడు ఇదో సమస్య అక్రిడేషన్

వర్కింగ్ జర్నలిస్టులకు మీడియా సంస్థలు ఇచ్చేదే గుర్తింపు కార్డు, ప్రభుత్వాలు ఇచ్చే గుర్తింపు కార్డు అక్రిడేషన్ ఎక్కడా లేని నిబంధనలు పెట్టి మీడియాను నియంత్రించే చర్యలకు ప్రభుత్వాలు పూనుకోవడం దారుణం.అవుతుంది. అది ఉంటేనే పాత్రికేయులు, మీడియా అన్నట్లుగా అక్రిడేషన్ కార్డు లొల్లి వచ్చి పడింది. అది లేకపోతే అర్హులైన వర్కింగ్ పాత్రికేయులు తలకిందులవుతున్నారు.అవమానాన్ని ఎదుర్కొని భరిస్తున్నారు.నరక ప్రాయంగా వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న పాత్రికేయులకు డబ్బుతో కూడుకున్న అక్రిడేషన్ పొందేందుకు నానా తంటాలు పడుతున్నారు.అయిన కొందరు పాత్రికేయులు అదేం లేకున్నా ధైర్యంగా జర్నలిస్టులు పనిచేస్తూనే పోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను మొదటి ప్రాధాన్యతగా మంజూరు చేయాలని విన్నవించారు.సమాజంలో ఫోర్త్ పిల్లర్ గా, కలాం అనే ఆయుధంతో సమాజానికి కాపలా కాస్తున్న జర్నలిస్టులను పరిస్థితి మారాలని దీనికోసం ప్రభుత్వాలు, పాలకులు ,ప్రజలు సహాయసహకారాలు అందించాలని భావించారు.నిరుపేద పాత్రికేయుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాడాలని ఇండ్ల విషయంలో ప్రభుత్వం నుంచి సహకారం అందాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వర్కింగ్ నిరుపేద జర్నలిస్టులను గుర్తించాలని అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతున్నారు. సమాజాన్ని మేల్కొలపడానికి జీవితాలను ధారపోస్తున్న జర్నలిస్టుకు వారి చివరి రోజుల్లోనైనా కొద్దిపాటి పెన్షన్ సౌకర్యం కల్పించి ఆదుకుంటే.. మీడియా రంగంలోకి సరి కొత్త తర రక్తం ఆసక్తికి ఆస్కారం ఉంటుంది అనడంలో అతిశయోక్తి లేదు.

# కస్తూర్బా బాలికల పాఠశాలలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ



లక్ష్మణ చాంద, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)

మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో సోమవారం రోజున నేషనల్ డీ వార్మింగ్ డే ను వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ పాల్గొని అల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్ర మా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారుల్లో నులిపురుగులను నివారించి రక్తహీనత సమస్యను తగ్గించేందుకు ప్రతి ఏడాది నేషనల్ డీ వార్మింగ్ డే ను పురస్కరించుకొని అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ సెంటర్లు, స్కూళ్లు, కాలేజీల్లో 1 నుంచి 19 ఏండ్ల లోపు విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా మాత్రలను అంద చేస్తారని తెలిపారు. మాత్రలు తీసుకొని విద్యార్థుల కోసం ఆగస్టు 18న మరోసారి మాపప్ డే నిర్వహించి మాత్రలను అందించనున్నారు. అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు క్షేత్ర స్థాయిలో పర్యటించి అందరికీ మాత్రలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు ప్రత్యూష, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారిని నవిత, మాజీ జెడ్పిటిసి ఓసరాజేశ్వర్, బిట్లింగు రజనీకాంత్ అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆదివాసులు వట్టి పూజలు



నార్నూర్ ఆగష్టు 11(ప్రజా జ్యోతి)

ఆదివాసులు మహిళలు వాటి పూజలు వ్యవసాయ భూముల్లో మహిళలు పటేల్ ఇంటికి వెళ్లి ముక్తాపూర్ గ్రామంలో మహిళలు అందరితో సంస్కృతి సాంప్రదాయాలు జరుపుకున్నారు తరతరాల నుంచి వస్తున్న సంప్రదాయాలు జరుపుకున్నారు పటేల్ కొడవలి జమ చేసి పొలానికి వెళ్లి కలుపు ఆటపాటలతో తీస్తారు కొడవలి పూజ గదిలో పెట్టి ప్రత్యేక పూజలు చేశారు పంటలకు అధిక దిగుబడి రావాలని మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ రాము మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఆత్రం నాగుబాయ్ లక్ష్మి శ్యామ్ రావు కిషన్ శ్యామ్ రావు జాదవ్ ప్రేమ్ సింగ్ ఉన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజా వాణి అర్జీలు పరిష్కరిం చాలి

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 11, (ప్రజా జ్యోతి)

ప్రజావాణి అర్జీలు తక్షణమే ప రిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా వాణి సందర్భంగా కలెక్టరేట్ స మావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజాఫిర్యాదుల విభాగం లో వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా క లెక్టర్ రాజర్షి షా స్వీకరించి, సం బధిత అధికారులకు ఇస్తూ త క్షణమే పరిష్కరించాలని ఆదే శించారు. ఈ సందర్భంగా సో మవారం వివిధ శాఖలకు సం బంధించిన 78 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.



# అధికారుల అండదండలతో బుసలు కొడుతున్న రియల్ మాఫియా

## – ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా చేస్తున్నా నాయకులు

చెన్నూర్ ఆగస్టు 11(ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని మేజర్ గ్రామపంచాయతీనీ జనాభా రీత్యా స్థానిక అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చొరవతో గత ఆరు సంవత్సరాల క్రితం మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేయడం జరిగింది. మున్సిపాలిటీగా అప్గ్రేడ్ అయిన తర్వాత నుండి భూముల రేట్లు అడ్డగోలుగా పెరగడంతో రియల్ మాఫియా కు ఇదే అదునుగా భావించి ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములపై తమ కన్ను పడింది. ఇదే సమయంలో కొంతమంది లంచగొండి ఆఫీసర్లు తోడవడంతో ప్రభుత్వ భూములలో అక్రమంగా వెంచర్లు చేసి క్రయవిక్రయాలు జరుపుతూ కోట్లు గడిస్తున్నారు. చెన్నూర్ పురపాలక పట్టణ పరిధి లోని గెర్రె కాలనీ, పద్మా నగర్, ఎల్లక్కపేట శివారులోని ప్రాంతంలో ప్రభుత్వ అసైన్డ్ ,లావుని పట్టా భూములను సర్వే నెంబర్లు మార్చి పట్టా భూములుగా చిత్రీకరించి అక్రమ స్థిరాస్తి గా మార్చుకుంటున్నారు. పట్టణానికి చెందిన కొంతమంది భూమాఫియా, రియాల్టర్స్ గ్రూపుగా ఏర్పడి అక్రమ వెంచర్లు చేస్తూ కోట్లు సంపాదిస్తున్న విషయాన్ని పట్టణానికి చెందిన కొంతమంది సామాజికవేత్తలు ఎన్నోసార్లు పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు లేవు. ఈ భూమాఫియాలు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కండువాలు కప్పుకొని తమ అక్రమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. అక్రమ స్థిరాస్తి వ్యాపారులపై అసైన్డ్ భూ బదలాయింపు చట్టం 1977 ప్రకారం క్రయ విక్రయా దారుల పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని పట్టణ ప్రజల విమర్శిస్తున్నారు. బస్సు డిపో ఏర్పాటు కోసం ప్రతిపాధించిన ప్రభుత్వ భూమిని పట్టణంలో కిరాణా షాపు నిర్వహించే ఓ రియల్టర్ తో పాటు ఓ మాజీ కౌన్సిలర్ ఆక్రమించి అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి ఫ్లాట్ల రూపంలో అమ్మేయగా, అప్పటి రెవెన్యూ అధికారులు వారి వ్యవహారాన్ని



కప్పిపుచ్చి, పట్టణంలోని దుబ్బగూడెం కాలనీకి చెందిన దళితుల భూమిని బస్సు డిపో ఏర్పాటుకు ప్రతిపాధించి, అప్పటి ఎమ్మెల్యే బాల్క సుమన్ ను సైతం రెవెన్యూ అధికారులు తప్పుదారి పట్టించినట్లు ఆరోపణలున్నాయి. తర్వాత విషయం తెలిసుకున్న బాల్క సుమన్ వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినా, భాదితులు కోర్టును ఆశ్రయించడంతో బస్సు డిపో పనులు అర్ధాంతరంగానే నిలిచిపోయాయి.

### అక్రమాల వెనక అధికారుల పాత్రే కీలకం

సుమారు ఆరు సంవత్సరాల క్రితం మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేసినప్పటినుండి ఇప్పటివరకు దాదాపుగా పదిమంది కమిషనర్లు మారడం చెన్నూరు మున్సిపాలిటీలో అవినీతి బాగోతం ఎలా తాండవిస్తుందో ప్రజల గమనిస్తున్నారు. కొంతమంది అధికారులు ఓపెన్ ప్లాట్ లకు ఇంటి నెంబర్లు కేటాయిస్తూ లంచాలు గుంజుతున్నారని స్వయంగా ఒక మాజీ కౌన్సిలర్ పత్రిక ప్రకటనలో విమర్శించడం అధికారుల పనితీరును గుర్తుచేస్తుంది. కొద్దిరోజుల క్రితం చెన్నూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గల సర్వే నెం 840లో గల ప్రభుత్వ స్థలాన్ని పట్టణానికి చెందిన పలువురు అక్రమార్కులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో అమాయక ప్రజలకు అమ్మేసినట్లు భారీ కుంబకోణం వెలుగు చూడగా, మున్సిపల్ అధికారులు తప్పుడు పద్దతిలో కేటాయించిన ఇంటి నెంబర్లను మాత్రమే రద్దు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారే తప్ప కారకులపై చర్యలు తీసుకోకపోవడంపై మాత్రం మంత్రి, అధికారుల తీరుపై స్థానికంగా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇదే తరహాలో చెన్నూరులో అసైండ్ భూముల్లో అక్రమంగా వెంచర్లు పలువురు అక్రమార్కులు నిర్వహిస్తున్నారని, అధికారుల సహకారంతో నిర్వహించబడుతున్న అక్రమ వెంచర్ల కారణంగా మరోమారు అమాయక ప్రజలు మోసపోయే అవకాశం ఉన్నదని, స్థానిక మంత్రి వివేక్ వెంకటస్వామి ఎన్నోసార్లు పత్రిక ముఖంగా అధికారులకు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ నియోజకవర్గంలో మాత్రం అక్రమ వ్యాపారాలు కొనసాగుతున్నాయని చెప్పవచ్చు. అందుకు కొంతమంది లీడర్లు అధికారులకు లంచాల ఆశ చూపి తమ పనిని పూర్తి చేసుకున్నట్లు పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి, జిల్లా కలెక్టర్ శ్రద్ధవహించి లావుని పట్ట భూములలో మరియు ప్రభుత్వ భూములలో అక్రమంగా వెంచర్లు చేస్తున్న భూమాఫియా, రియాల్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చేతులు మారిన అసైన్డ్ లావుని ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీన పరచుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా భీంపూర్ మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు ....

భీంపూర్. ఆగష్టు 10 (ప్రజాజ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ తాజా మాజీ సర్పంచ్ మాడావి లింబాజీ జన్మదినం సందర్బంగా జన్మదిన వేడుకలు సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనీల్ జాదవ్ నివాసం నేరడిగొండ మండల కేంద్రం ఎమ్మెల్యే స్వగృహం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కేక్ తినిపిస్తూ శాలువాతో సన్మానించి మాజీ సర్పంచ్ లింబాజీకి జన్మదిన వేడుకలు తెలిపారు. ముందు ముందు ప్రజాసేవలో చురుగ్గా ఉండాలని, స్థానిక ఎన్నికలలో సత్తాచాటలని,బిఆర్ఎస్ పార్టీ బలోప్రేతానికి కృషిచేయాలని, ఉన్నత స్థాయికి చేరాలని ఆశీర్వదించారు. తన జన్మదినం సందర్భంగా మాజీ సర్పంచ్ మడావి లింబాజీ బీంపూర్ అంగన్వాడి లో బ్యాగులు నోటుబుక్కులు పంపిణీ చేశారు. తనకు జన్మదిన తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీంపూర్ మాజీ జడ్పిటిసి కుమ్మ సుధాకర్, మాజీ ఎంపీపీ కుడుమేత సంతోష్, ప్రముఖ న్యాయవాది కేమ శ్రీకాంత్, అఫ్రోజ్, నితిన్,గంగయ్య బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కుంటాల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

కుంటాల, ఆగస్టు11 (ప్రజాజ్యోతి): కుంటాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మెడికల్ ఆఫీసర్ శృతి గారు మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (%చీఫ్అశీఖుశ్రీ ణవషశీతీఎఱఅస్త్ర ఖుఎ%) అనేది పిల్లలలో నులిపురుగుల వ్యాప్తిని నివారించడానికి, మరియు వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహించబడే ఒక కార్యక్రమం. ఈ కార్యక్రమం కింద, కళాశాలలు, పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయబడతాయి అని చెప్పడం జరిగింది. అనంతరం ఈ రోజు దాదాపు 40 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ %ణతీ%. రాథోడ్ సురేష్, అధ్యాపకులు, బండారి గజేందర్, జాదవ్ ఉమేష్, హరీశ్, ముత్యం పాల్గొన్నారు



# కలెక్టర్ కు రాఖీ కట్టిన చిన్నారు లు



ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 11,(ప్రజా జ్యోతి)

రాఖీ పండుగను పురస్కరిం చుకుని సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదన పు కలెక్టర్ శ్యామలా దేవి, చి న్నారులు, జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బ్రహ్మ కుమారిస్ ఓం శాంతి,ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మెడిటేషన్ చేశా రు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే ధ్యేయం

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 11, (ప్రజా జ్యోతి)

ప్రభుత్వం ఏదైనా ప్రజల అవస రాలను గుర్తించి సంక్షేమ పథ కాలను అందించడం జరుగు తోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ అన్నారు.ఇందులో భాగంగానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలను అమ లు చేయడం జరుగుతుంద న్నారు. ఆదిలాబాద్ లోని జ డ్పీ సమావేశ మందిరంలో క ళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సహాయం చెక్కుల పం పిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ టౌన్ లో 132, మావలలో 9 మంది లబ్ధిదారులకు చెక్కుల ను అందజేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ డపిల్లల పెళ్లిళ్లు చేసిన కుటుం బానికి ఆర్థిక భారం నుండి కాస్త ఉపశమనం కలిగించేందు కు ఒక లక్ష నగదు ఎంతో కొం త దోహదపడుతోందని అన్నా రు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరితగతిన చెక్కులు అందేలా అధికారులు సహకరించాలని కోరారు. పేద వారు ఆడపిల్లల పెళ్లిల్లు చేసేం




దుకు ఇబ్బందులు పడకూడ దనే ఉద్దేశంతోనే షాదీ ముబా రక్ చెక్కులను అందించడం జ రుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ చైర్మ న్ మల్లెపూల నర్సయ్య, ఆర్డీ వో స్రవంతి, అధికారులు, లబ్ధి దారులు, తదితరులు పాల్గొ న్నారు.



# లిఫ్ట్ ఇచ్చినందుకు బెదిరింపు లకు గురి చేసి డబ్బులు వసూ లు చేసిన వ్యక్తి అరెస్టు, రిమాం డ్

**ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్**

**ఫోన్ చేసి బెదిరింపులకు గురి చేసి, ఆరోపణలు చేసి 30,000 దండుకున్న నిందితుడు**

**బాధితుడు (ప్రభుత్వ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి) పై, తమ పై అధికారులకు ఫిర్యాదు చేస్తా మంటూ మహిళను వేధించా వంటూ ఆరోపణ**

**వాహనం తాకట్టుపెట్టి మరి 30 వేలు అందజేసిన బాధితుడు**

ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 11, (ప్రజా జ్యోతి)

లిఫ్ట్ ఇచ్చినందుకు బెదిరింపులకు గురి చేసి డబ్బులు వసూ లు చేసిన వ్యక్తి ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబా ద్ ఒకటో పట్టణ సీఐ బి సునీ ల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బాధితుడు వేషర్ రవికుమార్ ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యా దు చేయగా, బాధితుడు తెలి పిన వివరాలు ప్రకారం గత నెల 21న మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కలెక్టర్ కార్యాలయం, ఆదిలాబాద్ సమీపంలో ఒక మహిళ లిఫ్టు కోరగా, తన ద్విచక్ర వాహనం పై ఎక్కించుకొని ఆమె చెప్పిన ప్రకారం జడ్జి ఇంటి వద్ద గల కై లాష్ నగర్ దగ్గర దింపడం జరి గిందని, ఆ మహిళ ఆతని ఫో న్ నెంబర్ తీసుకుందని, త ర్వాత 23 న ఉదయం 11 గం టలకు చాకటి కిరణ్ (వాగా పూర్ గ్రామం) అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్ నెంబర్ కు కాల్ చేసి తన మరదలికి ఫోన్ లో వేధిస్తున్నావు అని ఆరోపిస్తూ, నీపై ధర్నా చేస్తామని, నీ పై ఉ న్నతాధికారులకు ఫిర్యాదు చే స్తామని, అలా చేయకుండా ఉండాలంటే 50 వేల రూపా యలను ఇవ్వాలని, లేని యె డల అతని పై దాడికి పాల్ప డతానని అదేవిధంగా అతని పై అధికారులకు, పోలీసు అధి కారులకు ఫిర్యాదు చేస్తానని బె దిరించగా భయంతో ఫిర్యాదు దారుడు తన వాహనంను ఒక వ్యక్తి వద్ద తాకట్టు పెట్టి 30 వే ల రూపాయలను తీసుకొని అ దే రోజు సాయంత్రం తనకు అందజేయడం జరిగిందని, డ బ్బు తీసుకున్న చాకటి కిరణ్ అక్కడి నుండి వెళ్లిపోవడం జ రిగిందని తెలిపారు.తదుపరి కుటుంబ సభ్యులైన తన తండ్రి రిటైర్డ్ ఎస్సై లక్ష్మణ్ కు తెలియ జేయగా వెంటనే పోలీసు అధి కారులను సంప్రదించి ఆదిలా బాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టే షన్ లో కేసు నమోదు చేసి సో మవారం నిందితుడు చాకటి కిరణ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. బెదిరింపులకు పా ల్పడే వారి పై, బెదిరించి డ బ్బులు తీసుకుని వ్యక్తులపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షిం చేది లేదని ఆదిలాబాద్ ఒక టవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్ హెచ్చరించారు.లిఫ్ట్ ఇచ్చినందుకు బాధితున్ని వే ధించి, చంపేస్తానని బెదిరించి మహిళను వేధిచామంటూ ఆ రోపణలు చేసి అతని వద్ద నుం డి 30,000 రూపాయలను తీ సుకున్న నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. బాధితు డు బాధ్యతాయుతమైన ప్రభు త్వ ఔట్సోర్సింగ్ ఉద్యోగి గా ఉ ద్యోగం నిర్వహించడం జరుగు తుందని, ఇతని ద్వారా భయ భ్రాంతులకు గురై 30 వేల రూ పాయలను ఇవ్వడం జరిగిం దని తెలిపారు.






# ఓటు చోరీ ప్రజాస్వామ్య హత్య

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 11, (ప్రజా జ్యోతి)

దేశంలో జరుగుతున్న అక్రమా లు, ముఖ్యంగా ఓటు చోరీ, ఎ న్నికల లోటుపాట్లను బహిర్గ తం చేసిన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీని, పలువురు ఎంపీ లను ఢిల్లీలో అరెస్ట్ చే యడాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురా లు ఆత్రం సుగుణక్క తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఉ ట్నూర్ మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్టు చర్య సత్యాన్ని అణచి వేయడమేనని ఆమె అ న్నారు. ప్రజాస్వామ్యానికి మూ లస్తంభమైన ఓటు హక్కును చోరీ చేయడం అంటే ప్రజాస్వా మ్యాన్ని హత్య చేయడమేనని సుగుణక్క పేర్కొన్నారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ఎన్నిక ల ప్రక్రియను దుర్వినియోగం చేస్తూ, ప్రజల మౌలిక హక్కుల ను తుంగలో తొక్కుతున్నదని ఆమె ఆరోపించారు. దేశ ప్రజా స్వామ్యాన్ని రక్షించడానికి కాం గ్రెస్ పార్టీ ఎప్పటికీ వెనకడుగు వేయదని, ఓటు చోరీపై భారత ఎన్నికల కమిషన్ తక్షణమే వి చారణ చెప్పట్టాలని డిమాండ్ చేశారు.



# పిల్లల ఆరోగ్య రక్షణకు అల్బెం డ జోల్ మాత్ర వేసుకోవాలి

**కేజీబీవీ విద్యార్థులకు ఆల్బెం డజోల్ మాత్రలు వేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.**

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 11, (ప్రజా జ్యోతి)

పిల్లల ఆరోగ్య రక్షణకు అల్బెం డ జోల్ మాత్రలు తప్పకుండా వేయించాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా సూచించారు. సోమ వారం జాతీయ నులి పురుగు ల నివారణ దినోత్సవం కార్య క్రమాన్ని పురస్కరించుకుని జి ల్లా కేంద్రంలోని కెజిబివి పాఠ శాల విద్యార్థులకు ఆల్బెండ జోల్ మాత్రల ను వేసి ప్రారం భించారు.ఈ సందర్భంగా ను లిపురుగులు ఎలా వ్యాపిస్తా యో డేమో ద్వారా విద్యార్థుల కు అవగాహన కల్పించారు.నులిపురుగుల నిర్మూలన ది నోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని కెజిబివి వి ద్యార్థులకు మాత్రలను సోమ వారం మధ్యాహ్నం వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా మాట్లాడుతూ 1 నుండి 19 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్క రికీ నులిపురుగుల నిర్మూలన కు అల్బెండజోల్ మాత్రలను వైద్య ఆరోగ్యశాఖ తో పాటు సంబంధిత ప్రభుత్వ విభాగా లు, ప్రైవేట్ పాఠశాలలు, కళా శాలల యాజమాన్యాలు ఈ రోజు మాత్రలు వేయడం జరు గుతుందని, పిల్లలలో నులిపు రుగులు ఉండటం వలన వా రిలో పోషకాహార లోపం, రక్త హీనత ,ఆకలి మందగించడం తదితర ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల చదు వుపై ఏకాగ్రత కోల్పోతారని అన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాల లో ఈ మాత్రలు అందుబాటు లో ఉన్నాయని పిల్లలందరికి కేంద్రాల లోనే మాత్రలు వేయా లని, ఇంటికి తీసుకెళ్లరాదని అన్నారు.జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు 2,06, 127 మంది పిల్లలు ఉన్నా ర న్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థల రీజనల్ కో ఆర్డినేట ర్లను కార్యక్రమంలో భాగస్వా మ్యం తో విజయవంతం చే యాలనీ ఆన్నారు.మధ్యాహ్నం భోజనం అనంతరం మాత్రలు విద్యార్థులకు వేయాలనీ, ఒక సంవత్సరం నుండి రెండు సం వత్సరాల వారికి సగం మాత్ర , రెండు సంవత్సరాలు ఆ పై 19 సంవత్సరాల వయసు గల వా రికి ఒక పూర్తి మాత్ర నమిలి మింగాలని ఏదైనా కారణం తో 11 న మాత్రలు వేసుకోలేని వా రు 18 న తప్పకుండా వేయిం చాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వైద్య శా ఖాధికా రి నరేందర్ రాథోడ్, ఆర్ బిఎస్ కె, డీ ఈ ఓ శ్రీనివాస్, సాధన, తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ మాడల్ హౌస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఇచ్చోడ, ఆగష్టు 11 (ప్రజా జ్యోతి)

ఇచ్చొడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం పక్కన నిర్మించిన ఇందిరమ్మ మాడల్ హౌస్ ను సోమవారం బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాధవ్ ప్రారం భించారు. ఇందులో పలువురు బిఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ ల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన మహిళా సమైఖ్య భవ నాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

## సీఎం దత్తత జిల్లాకే తక్కువ రుణాలు

## బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే అన్ని గ్రామాల అభివృద్ధి

ఇచ్చోడ, ఆగష్టు 11, (ప్రజా జ్యోతి)

ఇచ్చొడ మండలంలోని కామ గిరి గ్రామంలో నూతనంగా ని ర్మించిన మహిళ సమైఖ్య భవ నాన్ని సోమవారం బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాధవ్ ముఖ్య అతి థిగా హాజరయి ప్రారంభించా రు. ఈ సందర్భంగా గ్రామస్తు లు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఈ



సందర్భంగాబోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లా డుతూ గత బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలోనే మహిళకు అన్ని విధాలుగా అభివృద్ధి జరి గిందని అన్నారు. ముఖ్య మం త్రి దత్తత జిల్లా ఆదిలాబాద్ జిల్లాకు చిన్నచూపు చూడొద్ద ని, ఆదిలాబాద్ జిల్లాకి మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు 8 కోట్లు అందిస్తే పక్కన ఉన్న నిర్మల్ జిల్లాకి రూ. 22 కోట్లు అందించడం సమంజసం కాద ని అన్నారు. మహిళ సంఘాల కు వడ్డీ లేని రుణాలు అందజే సి వారి కొరకు సమైఖ్య భవనా లను అందజేసింది కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, కా ర్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులందరూ రైతు బీమా తప్పక చేయించుకోవాలి

## తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 11, (ప్రజా జ్యోతి)



తెలంగాణ ప్రభుత్వం రైతులం దరికీ 5 లక్షల రూపాయల రై తు బీమా చేయిస్తున్నదని రైతులు18 -59 సంవత్సర ము లు (14-08-1966 నుంచి 14- 08-2007 మధ్యలో పుట్టిన వారు) అర్హులని, కొత్తగా పాస్ బుక్ 05-07 2025 వరకు ప ట్టాదారు పాసుపుస్తకం పొంది న రైతులందరూ అర్హులని అ న్నారు. గత సంవత్సరం భీమా చేసుకున్నా రైతులు నామిని పేరు కానీ ఏదైనా కరెక్షన్స్ చే సుకోవాలనుకుంటే మండల వ్యవసాయ అధికారి వద్ద చే యించుకోవాలని అన్నారు. రై తులు పట్టాదారు పాస్ పుస్త కం, ఆధార్, నామిని ఆధార్ నంబరు, జిరాక్స్ ప్రతుల వివ రాలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి లేదా వ్యవ సాయ అధికారికి ఆగస్టు 14వ తేదీ లోగా సమర్పించాలని శ్రీ కాంత్ ఒక ప్రకటనలో తెలిపా రు

# కుంటాల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

కుంటాల, ఆగస్టు11 (ప్రజాజ్యోతి): కుంటాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మెడికల్ ఆఫీసర్ శృతి గారు మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (%చీఫ్ఆశీఞుశ్రీ ఇవఝశీతీఎఱఅస్త్ర ఋఎ%) అనేది పిల్లలలో నులిపురుగుల వ్యాప్తిని నివారించడానికి, మరియు వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహించబడే ఒక కార్యక్రమం. ఈ కార్యక్రమం కింద, కళాశాలలు, పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయబడతాయి అని చెప్పడం జరిగింది. అనంతరం ఈ రోజు దాదాపు 40 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ %ఐతీ%. రాథోడ్ సురేష్, అధ్యాపకులు, బండారి గజేందర్, జాదవ్ ఉమేష్, హరీశ్, ముత్యం, సంగీత, రమ్య పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరి తగతిన పరిష్కరించాలి

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 11, (ప్రజా జ్యోతి)

ప్రజావాణి కార్యక్రమంలో అం దిన దరఖాస్తులను త్వరితగ తిన పరిష్కరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్త అన్నారు. సోమవారం ఐటీడీఏ ప్రాంగణంలోని ప్రాజెక్టు అధికా రి సమావేశ మందిరంలో స మీకృత గిరిజనాభివృద్ధి సంస్థ అధికారులతో కలిసి అర్జిదారు ల నుండి దరఖాస్తులు బేల మండలం నుండి హరిత బి.ఎ డ్, టెట్ పాస్ అయి ఉన్నానని సిఆర్టి ఉద్యోగం కావాలని అర్జీ చేసుకున్నారు, ఇంద్రవెల్లి మం డలం జాలంతాండా కు చెందిన కుమ్మర రేణుక ఏఎన్ఎం చేసి ఉన్నానని ఏదైనా ఆశ్రమ పాఠ శాలలో ఉద్యోగం కల్పించాలని అర్జీ చేసుకున్నారు , గాదిగూడ మండలంలోని జరీ గ్రామానికి చెందిన కుడి మేత అశ్విని గు రుకులంలో సీటు కావాలని అ ర్జీ చేసుకున్నారు. ఆత్రం భగ వంతు రావు తనకు ఎటువంటి ఉపాధి లేనని ఏదైనా ఆశ్రమ పాఠశాలలో వాచ్మెన్ గా ఉద్యో గం ఇప్పించాలని అర్జీ చేసుకు న్నా రు , ఇంద్రవెల్లి మండలం మక్కా కూడా కు చెందిన కుంర సంగీత తన గ్రామంలో ఆశా వర్కర్ గా ఉద్యోగం ఇప్పించా లని అర్జీ చేసుకున్నారు , సి ర్పూర్ (యు) మండలం కొ మ్ముగూడ గ్రామానికి చెందిన 10 లక్షల లోను కావాలని అర్జీ చేసుకున్నారు. ఆత్రం సాయి కిరణ్ సిర్పూర్ యూ తనకు ఆశ్రమ పాఠశాలలో ప్రవేశం కావాలని అర్జీ చేసుకున్నారు , కడెం మండలం ధర్మాజీ పేట కు చెందిన మౌనిక తనకు సొం త ఇళ్లు లేదని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అర్జీ చే సుకున్నారు. ఉట్నూర్ మండ లానికి చెందిన ఆత్రం విజయ లక్ష్మి జిఎన్ఎమ్ చేసి



ఉన్నాన ని ఏదైనా ఆశ్రమాలలో ఉద్యో గం కల్పించాలని అర్జీ చేసుకు న్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ ప్రజా వాణిలో వివిధ సమస్యలపై వ చ్చిన దరఖాస్తులను క్షేత్రస్థా యిలో పరిశీలించి త్వరగా పరి ష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాల ని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీ దారులు పాల్గోనారు.

# సిరికొండలో 10 వ తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయండి

## డిఈఓ కు మండల నేతలు వినతి

సిరికొండ, ఆగష్టు 11, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రములో పదవ త రగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలని పలువురు యువ కులు, కాంగ్రెస్ పార్టీ నాయకు లు డిమాండ్ చేశారు.సిరికొండ మండల కేంద్రంలో పదవతర గతి పరీక్ష కేంద్రం లేక పోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని వా రు పేర్కొన్నారు. ఈ మేరకు సో మవారం ఆదిలాబాద్ జిల్లా వి ద్యాశాక అధికారి కార్యాలయం లో



వినతి పత్రం సమర్పించా రు. ఆదిలాబాద్ జిల్లా డిఈఒ కార్యాలయంలో ఎగ్జామినేషన్ అధికారి వేణుగోపాల్ ను కూ డాకలిసి విన్నవించారు. సోమ వారం సిరికొండ మండలంలో రాయిగూడ, రిమ్మ, కేజీవీబీ, సిరికొండ జడ్పీఎస్ ఎస్ హై స్కూల్ విద్యార్థులు ప్రతీసారీ పరీక్షలు రాయడం కోసం ఇ చ్చోడ, ఇంద్రవెల్లి మండలాల కు వెళ్ళుతున్నారని, సిరికొండ నుంచి ఈ మండలాలకు వెళ్ల డానికి సరైన రవాణా సౌకర్యం కూడా లేదని వారు వాపోయా రు.సిరికొండ మండలం లోని మరుమూల గ్రామాలు దాదా పు 15 నుండి 40 కిలోమీటర్లు వరకు ఆటోలు, జిపుల లో మోటర్ సైకిల్ ల పై ప్రయాణం చేసి పరీక్షలు రాస్తున్నారని, దీ నివల్ల వారు ప్రయాణించి అల సిపోతున్నారని, దీంతో పరీక్ష లు సక్రమంగా రాయలేక పోతు న్నారని పేర్కొన్నారు.



సిరికొండ మండల కేంద్రంలో అందుబా టులో ఉన్న జెడ్పీ హైస్కూల్, ఎంపీపీస్ స్కూల్ లో, కెజిబివి పాఠశాల ల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. మారు మూల గిరిజన ప్రాంతాలను, గిరిజన విద్యార్థుల ఇబ్బంది లను దృష్టిలో పెట్టుకొని విద్యా ర్థుల సౌకర్యార్థం సిరికొండలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసి వి ద్యార్థులను ఆదుకోవాలని కో రారు.అనంతరం ఒక వినతి పత్రం సమర్పించారు. ఇందు లో సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇమామ్, సిరి కొండ మాజి జడ్పీటీసీ సభ్యు లు కుంరంచంద్రకళ రఘు రా మ్, మాజి సర్పంచ్ లు పెందూ ర్ అనిల్ కుమార్, ఆత్రం గంగా ధర్, మాజి అధ్యక్షులు కంచం లక్ష్మణ్, పెందూర్ బీంరావ్, శ త్రుఘన్, సంతోష్ పటేల్, సుం గు పటేల్, రాజు పటేల్, శఫీ, తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో2 కిలోమీటర్ల రోడ్డును శుభ్రపరచుకున్న పాతర్లపాడు గ్రామస్తులు



ఖానాపూర్ ఆగస్టు 11( ప్రజా జ్యోతి )

ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా అన్న చందంగా ఖానాపూర్ మండలంలోని పాతర్లపాడు గ్రామస్తులు సొంత ఖర్చులతో రెండు కిలోమీటర్ల రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి కొత్త తర్లపాడు వరకు రోడ్డు నిర్మించుకున్న సంఘటన ఆది సోమవారల్లో చోటుచేసుకుంది మొదలే వర్షకాలం ఏపిగా పెరిగిన పిచ్చి మొక్కలు తరచూ ప్రమాదాలతో పాటు రోడ్డు వెంట నిలిచిన వర్షపు నీటితో రోగాలున పడి నానా అవస్థలకు గురైరిగిన సందర్భాలను ప్రజలు ఏకమై రోడ్డు ఎలాగైనా బాగు చేసుకోవాలని తలంపుకు వచ్చారు స్వంత జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో పూర్తిగా చదును చేసి రెండు గ్రామాలకు రహదారిని సరిదిద్దుకున్నారు ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి శేఖర్ రెడ్డి చిన్నబాబు రాకేష్ శేఖర్ సాయిరాం తదితరులు ఉత్సాహంగా ముందుకు వచ్చి ఆదర్శంగా నిలిచారు రోడ్డు బాగు చేసుకున్న గ్రామస్తులను అభినందిస్తూ పట్టించుకోని అధికారులను ఆ గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు ఏది ఏమైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పనులు చేసుకోవడం అందరికీ అలవాట్లుగా మారితే అధికారుల నాయకుల చుట్టూ తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందని పలువురు వ్యాఖ్యానించారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కస్తూర్బా బాలికల పాఠశాలలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ

లక్ష్మణ చాంద, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)

మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో సోమవారం రోజున నేషనల్ డీ వార్మింగ్ డే ను వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ పాల్గొని అల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్ర మా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారుల్లో నులిపురుగులను నివారించి రక్తహీనత సమస్యను తగ్గించేందుకు ప్రతి ఏడాది నేషనల్ డీ వార్మింగ్ డే ను పురస్కరించుకొని అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ సెంటర్లు, స్కూళ్లు, కాలేజీల్లో 1 నుంచి 19 ఏండ్ల లోపు విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా మాత్రలను అంద చేస్తారని తెలిపారు. మాత్రలు తీసుకొని విద్యార్థుల కోసం ఆగస్టు 18న మరోసారి మాపప్ డే నిర్వహించి మాత్రలను అందించనున్నారు. అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు క్షేత్ర స్థాయిలో పర్యటించి అందరికీ మాత్రలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు ప్రత్యూష, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారిని నవిత, మాజీ జెడ్పిటిసి ఓసరాజేశ్వర్, బిట్లింగు రజనీకాంత్ అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఖానాపూర్ డబుల్ బెడ్ రూమ్ల పై విచారణ జరిపించాలి





### ప్రజా ఫిర్యాదుల్లో కలెక్టర్కు వినతి

ఖానాపూర్ ఆగస్టు 11 (ప్రజా జ్యోతి )

ఖానాపూర్ కొమురం భీం చౌరస్తా లో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లలో అనర్హులను తొలగించి అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఎంసీపీ ఐ(యు), బహుజన కమ్యూనిస్టు పార్టీలి ల ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం జాయింట్ కలెక్టర్ కిషోర్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సునారికారి రాజేష్, జిల్లా కార్యదర్శి అల్లేపు పీటర్, బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పసుపుల వెంకన్నలు మాట్లాడుతూ ఖానాపూర్ కొమరం భీం చౌరస్తాలో గత ప్రభుత్వం లేనటువంటి నిరుపేదల కోసం 400 పైగా డబల్ బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మాణం చేయడం జరిగింది. ఈ డబుల్ బెడ్ రూము ల లో అప్పటి ప్రభుత్వ హాయంలో అనేక అవకతవకలు జరిగాయని ధనవంతులకు ఇండ్లు కేటాయించారని ఆరోపించారు సర్వేను కాలయాపన చేయకుండా సమగ్రంగా సర్వే చేసి నిరుపేదలైన లబ్ధిదారులకు కేటాయించాలని డిమాండ్ చేసారు ఖానాపూర్ లో డబల్ బెడ్ రూమ్ ల కోసం పోరాటం చేసిన లబ్ధిదారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలనిఅన్నారు జాయింట్ కలెక్టర్ కిషోర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లపై సమగ్రంగా విచారణ విచారణ జరిపి తొందర్లోనే పరిష్కారం చేయాలని డబల్ బెడ్ రూమ్ కమిటీ ఆర్డిఓ ఆదేశించారు ఈ కార్యక్రమంలో దుర్గం లింగన్న, తోట రాధా, అల్లపు పద్మ, షేక్ గౌస్, ఎం సునీత, ఏం గీత, ఎండి జావిద్, సురేష్, సయ్యద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల భద్రతే లక్ష్యం.. నేరాల నియంత్రణే ధ్యేయం.. దేవాపూర్ లో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

కాసిపేట ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)

కాసిపేట మండలం దేవాపూర్ గ్రామంలోనీ గొల్లవాడ రాంపూర్ లో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి , దేవాపూర్ , కాసిపేట మందమర్రి, రామకృష్ణాపూర్, ఎస్ ఐ లు తమ, సిబ్బంది తో సోమవారం ఉదయం 6 గంటల సమయంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ (కార్డన్ అండ్ సెర్చ్ ) నిర్వహించారు ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు ఈ ప్రాంతంలో ఉంటున్నారా లేదా, అపరచిత వ్యక్తులకు ఇక్కడ ఎవరైనా షెల్టర్ ఇస్తున్నారా అనే కోణంలో విచారిస్తూ ప్రతి ఒక్కరి ఆధార్ కార్డ్ గుర్తింపు కార్డ్ పరిశీలించడం జరిగిందని సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు అదేవిధంగా ఈ ప్రాంతంలో నివసించే వారి ద్విచక్ర వాహనాలు ఆర్ సి, ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ లు తనిఖీ చేయడం జరిగిందని సరియగు ధ్రువపత్రాలు లేని, నెంబర్ ప్లేట్ లేని 45 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిని అక్కడికక్కడే ఫైన్ వెయ్యడం జరిగిందన్నారు 2 నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనలను సీజ్ చేసినట్టు తెలిపారు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ను ఉద్దేశించి మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజలకు సైబర్ క్రైమ్, గంజాయి నియంత్రణ, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్ రూల్స్, కోత్త చట్టాల పై అవగాహన, మూఢ నమ్మకాల గురించి అవగాహన కల్పించారు ఎవరైనా వాహనదారులు హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని ట్రాఫిక్ నిబంధన లను గురించి వివరించారు. గ్రామంలో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారి పై గుడుంబా అమ్ముతున్న వారి పై ఎక్సైజ్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు



